

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290


వార్త వేకువ

విలేకర్లు కావలెను.

వార్త వేకువ తెలుగు దినపత్రికకు

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తల సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగల వారికి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించవచ్చును.

సెల్ - 9133444314


ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 114 శనివారం 22 - 08 - 2026 పేజీలు : 08 వెల : 4

## రేవంత్ రెడ్డి అమెరికా

# పర్యటన రద్దు

- సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వని విదేశాంగ శాఖ
- లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగిరానున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ నెల 23న లండన్ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం
- అమెరికా భేటీలకు అధికారులను పంపే అవకాశం
- 'తెలంగాణ రైజింగ్' ఆగదని సీఎం స్పష్టీకరణ
- పర్యటన కార్యక్రమం హోదాకు, ఉద్దేశానికి తగినట్లు లేదని కేంద్రం స్పష్టీకరణ



**వార్త వేకువ,హైదరాబాద్, ఆగస్టు 21 :** సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. ఈ పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించింది. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. రేవంత్ యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అనుమతి కోరగా, విదేశాంగ శాఖ యూకే పర్యటనకు మాత్రమే అనుమతి ఇచ్చింది. అమెరికా పర్యటనకు కేంద్రం నుంచి క్లియరెన్స్ రాలేదు. పర్యటనకు కేంద్రం అనుమతి లభించకపోవడంతో సీఎం తన అమెరికా పర్యటన రద్దు చేసుకున్నారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ముఖ్యమంత్రి షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న లండన్ - మిగతా 2 లో



## 'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితా విడుదల

- క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల ప్రాథమిక అర్హుల జాబితా విడుదల
- మొత్తం 7,340 ఇళ్లకు 60,720 దరఖాస్తులు
- అర్హత, అనర్హత స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో చూసుకునే వీలు
- అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 23 సాయంత్రం వరకు గడువు

**వార్త వేకువ,హైదరాబాద్, ఆగస్టు 21 :** 'క్యూర్' ఏరియా పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం - మిగతా 2 లో

## పార్టీకి తలనొప్పిగా మారిన వారిని పదవుల నుంచి తప్పించాలి




2 లో

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- సీఎంపై అనవసర ఆరోపణలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం
- తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను కొండా సురేఖ ఖండించాలి
- మంత్రి సురేఖ వివాదంపై ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

## రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో కొత్త మార్పు!

- జెన్-జీపై రాహుల్ గాంధీ ప్రత్యేక దృష్టి
- యువతుల సమస్యలపై నేరుగా చర్చ
- 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో క్షేత్రస్థాయిలోకి
- పోటీ పరీక్షలు, పేపర్ లీకులపై చర్చలు
- సోషల్ మీడియాలో ప్రశ్నలు, రీల్స్‌తో యువతకు చేరువ



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 21 :** పెద్ద సభలు.. భారీ ప్రసంగాలు.. రాజకీయ నినాదాలు. ఇలాంటి సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు యువతతో నేరుగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జనరేషన్-జెడ్ (జెన్-జీ), యువతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో ముఖాముఖి చర్చిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ అదే తరహా సంభాషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. యువతను - మిగతా 2 లో



## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ

- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష
- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

## ప్రతిభకు, పెట్టుబడులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి



- స్పేస్ స్టార్టప్‌లకు మోదీ పిలుపు
- దేశ అంతరిక్ష రంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన నరేంద్ర మోదీ
- వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్టార్టప్‌లను కోరిన ప్రధాని

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 21 :** అంతరిక్ష రంగంలో ప్రపంచ ప్రతిభకు, కంపెనీలకు, పెట్టుబడులకు భారత్ ఒక ఆకర్షణ కేంద్రంగా మారగలదని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌లను కోరారు. అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు దేశాన్ని ప్రపంచ కేంద్రంగా మార్చాలని అన్నారు. శుక్రవారం నాడు సేవా తీర్థ్ (పీఎం కార్యాలయం)లో 20 స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఈ మేరకు భారత అంతరిక్ష రంగం గురించి మోదీ వ్యాఖ్యానించారు. - మిగతా 2 లో



## దిగ్గజ నటి షావుకారు జానకి కన్నుమూత

- చెన్నై కావేరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- శుక్రవారం మధ్యాహ్నం మరణించినట్లు నాజర్ వెల్లడి
- వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన దిగ్గజ నటి
- 1950లో 'షావుకారు' చిత్రంతో సినీ అరంగేట్రం
- 2022లో పద్మశ్రీ పురస్కారం

**వార్త వేకువ,హైదరాబాద్, ఆగస్టు 21 :** తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో తనదైన ముద్ర వేసిన దిగ్గజ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో ఇటీవలే ఆమె చెన్నైలోని కావేరీ ఆసుపత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచినట్లు - మిగతా 2 లో

## 'గ్రామీణ భారత్‌కు స్టార్‌లింక్ మేలు చేస్తుంది'

- ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు
- దేశంలో 11,256 గ్రామాలకు ఇంకా 4జీ సదుపాయం లేదంటూ పోస్ట్
- దీనికి స్పందిస్తూ అక్కడ స్టార్‌లింక్ సేవలు ఉపయోగకరంగా ఉంటాయన్న మస్క్
- భారత్‌లో కొనసాగుతున్న స్టార్‌లింక్ అనుమతుల ప్రక్రియ



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 21 :** భారత్‌లో ఇంటర్నెట్ సదుపాయం అంతగా లేని ప్రాంతాలకు స్టార్‌లింక్ ఉపయోగపడుతుందని స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు శాటిలైట్ ఇంటర్నెట్ మేలు చేస్తుందని పేర్కొన్నారు. భారత్‌లో స్టార్‌లింక్ వాణిజ్య సేవలు ఇంకా ప్రారంభం కాలేదు. అనుమతుల ప్రక్రియ కొనసాగుతోంది. 'ఎక్స్'లో ఓ పోస్ట్‌కు స్పందిస్తూ మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. 2026 మే నాటికి దేశంలో 11,256 గ్రామాలకు 4జీ సదుపాయం లేదని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. - మిగతా 2 లో



## మండలిలో తొలి రోజు అనుభవం ఒక పీడకల

- నాకు స్వాగతం పలుకుతున్నారేమో అనుకున్నా!
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య
- తొలి రోజు అనుభవం ఒక పీడకల అంటూ వ్యాఖ్యలు
- దళిత ఛైర్మన్‌ను అవమానిస్తూ సభా గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం
- జగన్ ప్రోత్సాహంతోనే సభలో వైసీపీ సభ్యులు రచ్చ చేస్తున్నారని ఆరోపణ

**వార్త వేకువ,అమరావతి, ఆగస్టు 21 :** శాసనమండలిలో తన తొలిరోజు అనుభవం ఓ పీడకలలా మిగిలిపోయిందని, పెద్దల సభలో వైసీపీ సభ్యులు "పెద్దల్లా" కాకుండా "గద్దల్లా" వ్యవహరించి సభా గౌరవాన్ని మంటగలిపారని నూతన ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. - మిగతా 2 లో

## కోర్టుకు ఎంపీ అవినాశ్ రెడ్డి గైర్హాజరు



- వైఎస్ వివేకా హత్య కేసు విచారణ
- హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో వివేకా హత్య కేసు విచారణ
- ఈడీ సోదాల నేపథ్యంలో విచారణకు హాజరుకాని అవినాశ్ రెడ్డి
- తదుపరి విచారణను ఈ నెల 31కి వాయిదా వేసిన కోర్టు

**వార్త వేకువ,అమరావతి, ఆగస్టు 21 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో జరిగింది. ఈ విచారణకు వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డితో పాటు ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి కూడా హాజరుకాలేదు. హైదరాబాద్‌లోని అవినాశ్ రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించిన నేపథ్యంలో ఆయన కోర్టుకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. హాజరుకాని నిందితుల తరఫు న్యాయవాదులు - మిగతా 2 లో

## ఏపీ మున్సిపాలిటీల

# సమూల ప్రక్షాళన

- రూ.40 వేల కోట్లతో బృహత్తర ప్రణాళిక
- 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.40,743 కోట్లతో భారీ ప్రాజెక్టులు
- రోడ్లు, డ్రైనేజీల కోసం రూ.7,469 కోట్లకు పరిపాలనా అనుమతులు
- పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో పనులు



**వార్త వేకువ,అమరావతి, ఆగస్టు 21 :** రాష్ట్రంలోని మున్సిపాలిటీల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసింది. స్వర్ణాంధ్ర-2047కు అనుగుణంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏకంగా రూ.40,743 కోట్ల అంచనాతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధిదీపాల ఏర్పాటు కోసం రూ.7,469.46 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముందుకెళ్తోంది. మంజూరైన రూ.7,469.46 కోట్లలో రూ.5,500 కోట్లు మూలధన పనులకు, మిగతా రూ.1,969.46 కోట్లు పదేళ్ల వడ్డీ చెల్లింపుల కోసం కేటాయించారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,388 కి.మీ మేర రోడ్ల నిర్మాణం, 541 పార్కులు, 1,186 కి.మీ సెంట్రల్ మీడియన్లు, 20,340 వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లు, ప్రభుత్వం - మిగతా 2 లో

# సంపాదకీయం

## అమెరికా రౌడీ సుంకాలు!




'రష్యా నించి చమురును కొనే దేశాలపైన వందశాతం వరకు టారిఫ్‌ని విధించే అధికారాన్ని అధ్యక్షుడికి ఇవ్వాలి' అంటూ అమెరికా సెనేట్ ఆగస్ట్ 7న బిల్లును ఆమోదించింది. ఇప్పుడు ఈ బిల్లు అమెరికా పార్లమెంట్‌లోని రెండవ సభకు 'హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్'కు వెళుతుంది. అక్కడ 435 మంది సభ్యులు ఉంటారు. అక్కడ ఆమోదం పొందాక ప్రెసిడెంట్ దగ్గరకు వెళుతుంది. తర్వాత 'చట్ట రూపం' తీసుకుంటుంది.రష్యా క్రూడ్ అయిల్ ప్రధాన కొనుగోలుదారులుగా ఉన్న దేశాలు: చైనా (50శాతం), భారత్ (36శాతం), టర్కీ (6శాతం), యురోపియన్ యూనియన్ (5శాతం). ఇంకా కొన్ని చిన్న చిన్న దేశాలు కూడా ఉన్నాయి. అమెరికా ఇప్పుడు ఈ వంద శాతం సుంకాల్ని పెంచడానికి కారణం లేకపోలేదు. 'మీరు రష్యా దగ్గర నించి క్రూడ్ ఆయిల్ కొనకండి' అని 2025లోనే భారత్‌కు, చైనాకు చెప్పింది. అవి అప్పటికి వినలేదు. అదే ఏడాది ఆగస్టు 6న భారత్‌పై 25శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 27 నుంచి అది అమల్లోకి వచ్చింది. ఆ తరువాత భారత్ -- అమెరికాల మధ్యన కొన్ని చర్చలు జరిగాయి. 2026 ఫిబ్రవరి 9న, 'రష్యా నించి చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారత్ అంగీకరించినందుకు గాను 25శాతం సుంకాన్ని తొలగించినట్లు'గా వైట్ హౌస్ ఒక ప్రకటన విడుదల చేసింది. కాని భారత్ మాత్రం రష్యా నించి చమురు దిగుమతిని ఆపలేదు. 'తన ఇంధన అవసరాలకు కారు చౌకగా, నిరంతరంగా లభించే క్రూడ్‌ని ఎక్కడి నుంచి వస్తే అక్కడి నుంచి కొనుగోలు చేయడం తన జాతీయ ప్రయోజనం' అని భారత్ అమెరికాకు చెప్పేసింది. అంతేగాక, 'యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి చమురు, గ్యాస్ తదితర ఇంధనాలను కొనుగోలు చేస్తున్న సమయంలో భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం అన్యాయం' అని కూడా భారత్ నిరసన తెలియజేసింది. అందుకు ప్రతిఫలంగానే ఇప్పుడు 'వంద శాతం టారిఫ్ బిల్లు' రాబోతుంది!ఒక దేశం ఇంకో దేశం దగ్గర ఏమి తీసుకోవాలి, ఏమి ఇవ్వాలి అనేది ఆ దేశానికి సంబంధించిన అంతర్గత విషయం. అది దాని అంతర్జాతీయ వాణిజ్య విధానం. తన ఇంధన అవసరాలను, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎవరితో వాణిజ్యం చేయాలో నిర్ణయించుకునే హక్కు ప్రతి దేశానికీ ఉంటుంది. కానీ అమెరికా ఇప్పుడు ఆ హక్కును సుంకాల బెదిరింపులతో కట్టడి చేయబోతుంది. అమెరికా ఒక పక్కన 'చమురు యుద్ధాల్ని' చేస్తూ, ఇంకో పక్కన 'రష్యా నుంచి చమురు కొంటే ఆ ఆదాయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగిస్తుంది' అని చెప్పడం కంటే హాస్యాస్పదమైన విషయం ఇంకోటి లేదు!

## ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి -** ఎల్ఆర్ఎస్/బీపీఎస్ నిధుల ద్వారా ముందుగా చెల్లిస్తుంది.మిగతా 60 శాతం అంటే రూ.3,300 కోట్లు గుత్తేదారు సంస్థ భరిస్తుంది. పనులు పూర్తయిన తర్వాత పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత కూడా ఆ సంస్థదే. ఎస్క్రో ఖాతా ద్వారా 40 త్రైమాసిక వాయిదాల్లో ప్రభుత్వం వారికి నిధులు చెల్లిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో మౌలిక వసతుల లేమిపై ప్రభుత్వం శాస్త్రీయంగా గ్యాప్ అసెస్‌మెంట్ నిర్వహించింది.అమృత్ 2.0, ఏఐఐబీ, యూఐడీఎఫ్ పథకాల ద్వారా ఇప్పటికే రూ.15,274 కోట్ల పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి పనులను విడివిడిగా కాకుండా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులన్నింటినీ ఒకేసారి సమగ్రంగా చేపట్టాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జనాభా వృద్ధి, భవిష్యత్ అవసరాలకు ముందే మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్? కుమార్ వెల్లడించారు.పట్టణాభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, రాజధాని నిర్మాణాలపైనా సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. చెత్త రహిత పట్టణాల కోసం 108 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు ఇప్పటికే వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. ఇంటింటి చెత్త సేకరణ కోసం తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రంగంలోకి దించుతోంది. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం ఏకంగా రూ.66,802 కోట్ల పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.43,422 కోట్ల పనులు మొదలయ్యాయి. పెండింగ్‌లో ఉన్న ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

## రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో కొత్త మార్పు!

**మొదటిపేజీ తరువాయి -** చేరుకునే ఈ ప్రయత్నం 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో మరింత ఊపందుకుంది. పోటీ పరీక్షల ఒత్తిడి, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో జాప్యం వంటి సమస్యలపై ఇందులో చర్చలు జరిగాయి. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్ వంటి కేంద్రాల్లో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించింది.ఇటీవల పూణెలో జరిగిన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ యువతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కెరీర్‌లో ఎదురయ్యే అడ్డంకులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో పరిస్థితులు, కుటుంబం, సమాజం విధించే ఆంక్షలపై వారితో మాట్లాడారు.సమాజం తమను ఎలా చూస్తోంది? భయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు? ఎలాంటి హింసను ఎదుర్కొంటున్నారు? అది ఎక్కడ జరుగుతోంది? వంటి అంశాలపై యువతులు తమ అనుభవాలను పంచుకోవాలని రాహుల్ కోరారు.మహిళా సహచరులు పంచుకున్న వ్యక్తిగత అనుభవాలను కూడా రాహుల్ గాంధీ చర్చకు తీసుకొచ్చారు. శ్రద్ధ పేరుతో నియంత్రణ, చిన్న వయసులో పెళ్లి, పితృస్వామ్య భావజాలం, నైతిక పోలిసింగ్, భద్రత, వైద్య సదుపాయాల కొరత, వ్యక్తిగత నిర్ణయాలపై ఆంక్షల వంటి అంశాలు చర్చకు వచ్చాయి.డిజిటల్ వేదికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నలు-సమాధానాలు, రీల్స్ వంటి సులభమైన ఫార్మాట్లతో యువతను చేరుకుంటున్నారు. గిగ్ ఎకానమీలో ఉద్యోగ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి ఆధునిక సమస్యలపై మాట్లాడుతున్నారు.రాహుల్ గాంధీ వ్యూహంలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అన్నారు. భారీ ప్రసంగాల నుంచి నేరుగా సంభాషణ వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. యువత ఏం ఆలోచిస్తోంది? ఏ సమస్యలను ఎదుర్కొంటోంది? తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ సంభాషణను ఏకపక్ష ప్రసంగం నుంచి రెండు వైపుల చర్చగా మార్చడమే ఈ వ్యూహం లక్ష్యంగా కనిపిస్తోంది.

## దిగ్గజ నటి షావుకారు జానకి కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి -** నటీనటుల సంఘం అధ్యక్షుడు నాజర్ ప్రకటించారు. రాజమహేంద్రవరానికి చెందిన శంకరమంచి జానకి, సినీ రంగంలో 'షావుకారు జానకి'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1950లో ఎల్‌వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం 'షావుకారు'తో ఆమె వెండితెర అరంగేట్రం చేశారు. ఆ సినిమా విజయం తర్వాతే ఆమె పేరుకు ముందు 'షావుకారు' చేరింది.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఆమె సుదీర్ఘ సినీ ప్రయాణం సాగింది. విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. వెండితెరతో పాటు బుల్లితెరపైనా నటించారు. ఇటీవల కూడా తెలుగు సినిమాల్లో కనిపించారు. ఆమె చివరిసారిగా 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' చిత్రంలో నటించారు.మొత్తంగా షావుకారు జానకి 450కు పైగా సినిమాల్లో నటించారు. నాలుగు తరాల నటీనటులతో కలిసి పనిచేసిన ఘనత ఆమె సొంతం. ఎంజీఆర్, జయలలిత, ఎన్‌టీఆర్, ఏఎన్ఆర్, శివాజీ గణేశన్, రాజ్‌కుమార్ వంటి దిగ్గజాలతో స్క్రీన్ చేసుకున్న నటిగా ఆమె రికార్డు సృష్టించారు. సినీ రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2022లో ఆమెకు పద్మశ్రీ పురస్కారం అందించింది. దశాబ్దాల పాటు సాగిన ఆమె నటనా ప్రస్థానం తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుంది.

## కోర్టుకు ఎంపీ అవినాశ్ రెడ్డి గైర్హాజరు

**మొదటిపేజీ తరువాయి -** కోర్టుకు పిటిషన్లు సమర్పించారు. అయితే, ఈ కేసులో ఇతర నిందితులుగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, డి.టి. రేవంత్ రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలు నేరుగా సీబీఐ న్యాయస్థానానికి హాజరయ్యారు.ఇరుపక్షాల వాదనలను, పిటిషన్లను పరిశీలించిన సీబీఐ ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. కేసు తదుపరి కార్యాచరణ, సాక్షుల విచారణ ప్రక్రియపై ఆ రోజున కోర్టు స్పష్టమైన నిర్ణయం తీసుకోనుంది.

# సీఎం టూర్‌కు కేంద్రం నో పర్మిషన్

**మొదటిపేజీ తరువాయి -** నుంచి యూఎస్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అయితే పర్యటనకు కేంద్రం నో చెప్పిన నేపథ్యంలో ఆయన లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.తన పర్యటన రద్దు కావడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రకటనలో స్పందించారు. తన పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించబడిందని ఆరోపించారు. రాజకీయం కోణంలో తన పర్యటనను అడ్డుకోవటం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే తమ లక్ష్యమన్న సీఎం, తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు, ప్రపంచస్థాయి సంస్థలను తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశమని వివరించారు.తన విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడతుందని భావించానన్న రేవంత్ రెడ్డి, దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతానన్నారు. మరోవైపు అమెరికా పర్యటన కొనసాగించాలని అధికారుల బృందాన్ని సీఎం ఆదేశించారు. అన్ని ఎంవోయూలు యథాతథంగా చేసుకోవాలని, వర్సిటీలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవాలని అధికారులకు సూచించారు.నా పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించబడింది. నా పర్యటనను అడ్డుకోవటం దిగ్భ్రాంతికి గురి చేసింది. కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే మా లక్ష్యం. ప్రపంచస్థాయి సంస్థలను తెలంగాణకు తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశ్యం. నా విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడతుందని భావించా. దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతానన్న సీఎం రేవంత్ రెడ్డి.సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనేందుకు దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమావేశం అనంతరం బుధవారం అర్ధరాత్రి అక్కడి నుంచే లండన్‌కు బయలుదేరారు. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయనకు ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, పీసీసీ ఉపాధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి గురువారం లండన్ చేరుకోగా, నేటి నుంచి (శుక్రవారం) పర్యటన ప్రారంభం కానుంది.రేవంత్ రెడ్డి ఈ పర్యటనలో భాగంగా ప్రముఖ విశ్వ విద్యాలయాలు, విద్యాసంస్థలు, బిజినెస్ స్కూళ్లను సందర్శించడంతో పాటు వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిం చనున్నారు. నేడు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శిస్తారు. సాయంత్రం ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను, సాయంత్రం లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శిస్తారు. ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని నేరుగా హైదరాబాద్‌కు చేరుకుంటారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమం లేదని భావించడంతో అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించినట్లు ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన వారిని పదవుల నుంచి తప్పించాలి

**మొదటిపేజీ తరువాయి -** సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు సరికాదని, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అన్నారు. ఆమె వ్యాఖ్యలను తామంతా తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మంత్రి కొండా సురేఖ తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ సమావేశం, పీసీసీ సమావేశంలో మాట్లాడాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సొంత పార్టీలో ఉండే నేతలు, సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టడం సరికాదని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎల్పీలో మంత్రి కొండా సురేఖ వివాదంపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కూచుకుళ్ల రాకేశ్ రెడ్డి, బాలు నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, వెడ్మ బొజ్జు, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీ నేతలు అండగా ఉండాలని అంతేకాని, విమర్శించడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. చెట్టు కింద ఉండి చెట్టుకొమ్మనే నరుక్కొనే వైఖరి సరికాదన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లు అవుతుందన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పడం ఆమోద యోగ్యం కాదని, సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేకుంటే కొండా సురేఖ ఖండించాలని డిమాండ్ చేశారు.మంత్రి కుమార్తె వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం మూల్యం చెల్లిస్తుంటే, మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. వారి భాష ప్రతిసారీ పార్టీకి తలనొప్పిగా మారుతుందని, కొండా సురేఖ గతంలోనూ నోరుజారి పార్టీకి ఇబ్బంది తెచ్చారని గుర్తు చేశారు. ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. సీఎంపై అనవసర ఆరోపణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీకి తలనొప్పిగా మారిన వ్యక్తులను పదవుల నుంచి తప్పించాలని కోరారు. బజారుకు వచ్చి మాట్లాడటం కాంగ్రెస్ సంస్కృతి కాదని మండిపడ్డారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.సుస్మిత వ్యాఖ్యలను గ్రామీణ స్థాయి కార్యకర్తలు కూడా అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సీఎంను బలహీనపరచాలనే ప్రతిపక్షాల కుట్రను వీరు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని స్పష్టం చేశారు.ప్రజల్లో రేవంత్‌రెడ్డికి బలం ఉన్నంత వరకు ఎవరూ ఏం చేయలేరని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డిని విమర్శించిన వారికి షోకాజ్ నోటీసు ఇచ్చి సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో కొండా సురేఖ భాగం, మరి ఆ నిర్ణయాలను ఆమె కుమార్తెనే విమర్శిస్తుంటే ఖండించరా అని నేతలు ప్రశ్నించారు.ప్రతిపక్షాలకు అస్త్రాలు అందించేలా కొండా సుస్మిత వ్యాఖ్యలు సరికాదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నాలుగు పార్టీలు తిరిగొచ్చినోళ్లు ఒరిజినల్ కాంగ్రెస్ అంటున్నారని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో సక్రమంగా లేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్‌లోకి వెళ్లి మళ్లీ కాంగ్రెస్‌కు వచ్చారని గుర్తుచేశారు. సీఎంను తామే చేశాం అని తుపాకీ రాముడిలా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్‌లో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చిందని, ఒక్క సురేఖ నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌కు మెజార్టీ రాలేదని అన్నారు. తమ పార్టీలోనే కొందరు గుంటనక్కలు ఉండి వీళ్లను నడిపిస్తున్నారన్న ఆయన మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తప్పించాలని డిమాండ్ చేశారు.కొండా సుస్మిత మాటలు ఆమెవి కాదని అవి కొండా సురేఖ మాటలేనని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు విమర్శించారు. సుస్మిత ఇలాంటి మాటలు మాట్లాడటం ఇదే తొలిసారి కాదన్న ఆయన కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీనే ఖతం చేయాలని చూడటం సరికాదని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డిల మాటలు కూడా సరికాదని చెప్పారు. అటవీశాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ తన శాఖపై ఎన్ని రివ్యూలు చేశారని ప్రశ్నించారు. పార్టీలో ఎవరు తప్పు చేసినా ఏఐసీసీ చర్యలు తీసుకోవాలని, బహిరంగంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోకుంటే పార్టీ నష్టపోతుందని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి మాట్లాడిన మాటలూ సరికాదన్న ఆయన అనవసరంగా మాట్లాడే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హస్తం గుర్తుపై గెలిచి హస్తాన్ని నరుకుతాం అంటే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు.మరోవైపు ఈ వ్యవహారంపై స్పందించేందుకు మంత్రి కొండా సురేఖ నిరాకరించారు. తాను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటికి చెప్పానని, ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలు ఏమీ లేద న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత మాట్లాడతానని, ఇప్పుడు మీడియాతో మాట్లాడేం లేదని స్పష్టం చేశారు.

# మండలిలో తొలి రోజు అనుభవం ఒక పీడకల

**మొదటిపేజీ తరువాయి -** ప్రజా సమస్యలపై చర్చించి, చట్టాలను సమీక్షించాల్సిన మండలిలో నినాదాలు, గందరగోళంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్‌లో వైసీపీ సభ్యుల తీరు తనను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్నారు.ముందుగా, తనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆమోదం తెలిపిన గవర్నర్‌కు వర్ల రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు సభ వాయిదా పడగా, ఎమ్మెల్సీగా కార్యకలాపాల్లో పాల్గొనేందుకు నిన్న తొలిసారి సభలో అడుగుపెట్టానని చెప్పారు."సభలోకి అడుగు పెట్టగానే పెద్ద ఎత్తున గందరగోళం కనిపించింది. కొత్త సభ్యుడిగా నాకు స్వాగతం పలుకుతున్నారేమో అని తొలుత భావించాను. కానీ, కాసేపటికే వైసీపీ సభ్యులు సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని అర్థమైంది. ఛైర్మన్ మోషేన్ రాజు ఆసీనులై ఉండగా, ఆయనకు ఇరువైపులా నిలబడి, ముఖానికి అడ్డంగా ప్లకార్డులు పెట్టి, మైక్రోఫోన్ లాక్కొని పెద్దగా నినాదాలు చేశారు. వారి ప్రవర్తన చూసి తీవ్రంగా కలత చెందాను" అని తన తొలిరోజు అనుభవాన్ని వివరించారు.దళిత వర్గానికి చెందిన ఛైర్మన్ మోషేన్ రాజును వైసీపీ సభ్యులు ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నారని రామయ్య ఆరోపించారు. "ఒక దళిత నాయకుడు ఆ స్థానంలో కూర్చొని సభను నడపడం వారికి ఇష్టం లేదా? ఆయన వయసును, హోదాను కూడా గౌరవించడం లేదు. ఇది పెద్దల సభ ఔన్నత్యాన్ని దెబ్బతీయడమే. పెద్దరికం వయసుతో రాదు, ప్రవర్తనతో వస్తుంది. 25 ఏళ్ల యువకుడు కూడా తన నడవడికతో పెద్దమనిషి అనిపించుకోవచ్చు. కానీ, మండలిలో వైసీపీ సభ్యుల తీరు అల్లరి మూకలను తలపిస్తోంది" అని మండిపడ్డారు.ఈ గందరగోళం వెనుక వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందని వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. "సభలో ఎవరు ఎంత గట్టిగా అరిచారు, ఎవరు ఛైర్మన్‌ను ఎంతలా అడ్డుకున్నారు అని సెల్ఫీలు, వీడియోలు తీసుకుని జగన్‌కు పంపుతున్నారు. దానికి ఆయన 'వెరీ గుడ్, యూ ఆర్ పాస్డ్' అని ప్రోత్సహిస్తున్నారు. సభను అడ్డుకోవడానికే జగన్ వారిని పంపించారా? ఇది ప్రజాస్వామ్యమా?" అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ పై ఈర్ష్య, ద్వేషంతోనే వైసీపీ నేతలు సభలో అసభ్యకర సైగలు చేస్తూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 169, 171 ప్రకారం మండలి ఒక సమీక్షా సభ అని, చట్టసభ చేసిన బిల్లులను లోతుగా పరిశీలించి సూచనలు చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. అలాంటి సభను వ్యక్తిగత కక్ష సాధింపులకు వేదికగా మార్చడం దుర్మార్గమన్నారు.

## అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి

**మొదటిపేజీ తరువాయి -** యువ అంతరిక్ష పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. వ్యవసాయం, పశు సంపద నిర్వహణ, పాడి, పర్యావరణం, ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇతర రంగాలలో అంతరిక్ష సాంకేతికతను ఎలా ఉపయోగించవచ్చో అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులను కోరారు. స్పేస్ స్టార్టప్‌ల వంటి కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి రిస్క్‌లు తీసుకున్నందుకు వారిని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని విస్తరించడానికి అంతరిక్ష సంస్థలు, ఇతర రంగాల సంస్థల మధ్య మరింత సహకారం ఉండాలని పిలుపునిచ్చారు."ప్రపంచం అంతరిక్షం గురించి ఆలోచించినప్పుడు భారత్ వైపు చూసే ఒక ఎకో సిస్టమ్‌ను సృష్టించాలి. ప్రపంచవ్యాప్త ప్రతిభను, కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షించడానికి దేశ అంతరిక్ష రంగం ఒక అయస్కాంతంలా పనిచేయగలదు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించడం పట్ల ప్రభుత్వానికి దార్శనికత ఉంది. ఒక కొత్త రంగాన్ని ముందుండి నడిపించినందుకు స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, ఫౌండర్స్‌కు అభినందనలు. అనేక దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టలేకపోతున్నాయి. కొన్ని దేశాలు ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడటం లేదు. ఇది ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశానికి తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తోంది. చిన్న వయసు నుంచే పిల్లలలో అంతరిక్షం పట్ల జిజ్ఞాస, ఆసక్తిని పెంపొందించడానికి అంతరిక్ష సంస్థలు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మధ్య మరింత సన్నిహిత సహకారం ఉండాలి. "భారత అంతరిక్ష రంగ యువ కెరటాలను కలవడం అద్భుతంగా ఉందన్నారు మోదీ. "ఒక కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు వీరు. వారు రిస్కులు తీసుకున్నారు, సంస్కరణల ప్రక్రియను విశ్వసించారు. తమ ప్రయత్నాలలో నిలకడగా ఉన్నారు. దీని కారణంగా గత కొన్నేళ్లుగా అంతరిక్ష రంగంలో భారత్ ఎంతో సాధించింది. స్టార్టప్‌లు తమ పనిపై విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లు ఇచ్చాయి. భవిష్యత్ కోసం దేశ సామర్థ్యాలను నిర్మించే క్రమంలో భారత ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని స్పేస్ స్టార్టప్‌లకు హామీ ఇచ్చాను. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచానికి ఒక బలమైన, వినూత్నమైన, వాణిజ్యపరంగా లాభదాయకమైన నమూనాను అందించగలదు" అని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో దిగిన ఫొటోను మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ వేగంగా సాధిస్తున్న ప్రగతిని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులు మోదీ వద్ద ప్రముఖంగా ప్రస్తావించారు. దేశ అంతరిక్ష రంగం అభివృద్ధి చేసిన సాంకేతికతలను స్వీకరించడానికి, వినియోగించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించడం ఈ పరిశ్రమకు కొత్త అవకాశాలను సృష్టించిందని పేర్కొన్నారు. ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమకు ప్రభుత్వం నుంచి లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు.స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, గెలాక్స్ఐ, పియర్‌సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, దిగంతర, సాట్‌స్యూర్, సుహోరా టెక్నాలజీస్, మనస్తు స్పేస్, ఆస్ట్రోబేస్, టేక్‌మీ2స్పేస్, వ్యోమిక్, కాస్మోసర్వ్ స్పేస్, ఆర్బిట్‌ఎయిడ్ ఏరోస్పేస్, స్కైసర్వ్, సెరెండిపిటీ స్పేస్, వాసర్ ల్యాబ్స్, మిస్ట్‌ఈఓ సంస్థల సీఈఓలు, వ్యవస్థాపకులు ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వారితో దేశ అంతరిక్ష రంగం గురించి మోదీ సంభాషించారు.

# దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ

**మొదటిపేజీ తరువాయి -** దేశంలో స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు.ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

## 'గ్రామీణ భారత్‌కు స్టార్‌లింక్ మేలు చేస్తుంది'

**మొదటిపేజీ తరువాయి -** గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఇంటర్నెట్ వినియోగంలో భారీ తేడా ఉందని వివరించారు.2026 మార్చి నాటికి భారత్‌లో 109.3 కోట్ల ఇంటర్నెట్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల వాటా 44.087 కోట్లు. గ్రామీణ ప్రాంతాల్లో 100 మందికి 48.31 ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయి. పట్టణాల్లో ఈ సంఖ్య 126.80గా ఉంది.మారుమూల గ్రామాలు, పర్వత ప్రాంతాలు, దీవులు, విపత్తుల ప్రభావిత ప్రాంతాల్లో శాటిలైట్ ఇంటర్నెట్ ఉపయోగపడే అవకాశం ఉంది. ఇలాంటి చోట్ల భౌగోళిక పరిస్థితులు, మౌలిక వసతుల కొరత వల్ల సంప్రదాయ టెలికాం సేవలు అందించడం కష్టంగా ఉంటుంది. దేశంలో భారత్‌నెట్ ద్వారా 8.5 లక్షల రూట్ కిలోమీటర్లకు పైగా ఫైబర్ వేశారు. సుమారు 2.21 లక్షల గ్రామ పంచాయతీలను సేవలకు సిద్ధం చేశారు.స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కావాలంటే నియంత్రణ అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపు పూర్తి కావాలి. ఈ ప్రక్రి య పూర్తయితే మారుమూల ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులో వచ్చే అవకాశం ఉంది.ం

## 'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితా విడుదల



**మొదటిపేజీ తరువాయి -** ప్రాథమిక అర్హుల జాబితాను విడుదల చేసింది. ఈ పథకం కింద మొత్తం 7,340 ఇళ్లను కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం వద్దకు 60,720 దరఖాస్తులు అందాయి. దరఖాస్తుదారుల ఆస్తులు, వాహనాలు, సొంత ఇల్లు వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, ప్రాథమికంగా సుమారు 40,000 మందిని అర్హులుగా గుర్తించారు. దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా తెలుసుకోవచ్చు.దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను చెక్ చేసుకునేందుకు స్త్రష్ట్రవ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. అక్కడ అప్లికేషన్ నంబర్, మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకుని, సంబంధిత వివరాలు ఎంటర్ చేసి సెర్చ్ చేయాలి. దీంతో మీ అప్లికేషన్ నంబర్, పేరు, ప్రాజెక్ట్ లొకాలిటీ, స్టేటస్ వంటి వివరాలు కనిపిస్తాయి.ఒకవేళ మీ స్టేటస్ 'అనర్హులు' అని చూపిస్తే, దాని పక్కనే ఉన్న 'రెయిజ్ క్లెయిమ్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఎందుకు అనర్హులుగా ప్రకటించారో కారణం అక్కడ కనిపిస్తుంది. ఆ కారణం సరైంది కాదని భావిస్తే, అక్కడే మీ అభ్యంతరాన్ని తెలిపి, దానికి సంబంధించిన ఆధారాలను అప్‌లోడ్ చేయవచ్చు.అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఆగస్టు 23వ తేదీ సాయంత్రం లోపు సమర్పించాలి. తుది అర్హుల జాబితాను ఆగస్టు 25న ప్రకటించి, ఆగస్టు 27 నుంచి 30 వరకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయిస్తారు. ఏవైనా సందేహాలుంటే 040-24603572 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని అధికారులు తెలిపారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
శనివారం 22 - 08 - 2026

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం




**చౌటుప్పల్,ఆగష్టు21 (వార్త వేకువ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతం వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో అమ్మవారి వ్రత కార్యక్రమం నిర్వహించారు.మహిళా భక్తులు తమ యొక్క సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ నిర్వహించేదే శ్రీ వరలక్ష్మి వ్రతం.ఈ సందర్భంగా దేవాలయంలో వందలాది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ,దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ధర్మకర్తలు వరకాల రవి గౌడ్,ఆవుల యేసు యాదవ్, గగు లోతు అరుణ శంకర్ నాయక్,దాడి యశ్వంత్ రెడ్డి,ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, పెద్ది స్వాతి కిషోర్ శర్మ,ఉప్పల కుసుమ,చింతల విజయలక్ష్మి,చింతల కరుణ,ఉప్పల దీపిక, పల్సర్ శ్రావణి ,జక్కర్తి స్వాతి,దేవరపల్లి కరుణశ్రీ,దాచేపల్లి లక్ష్మి,దాచేపల్లి రమాదేవి,సింగరికొండ శైలజ, గర్దాసు లక్ష్మి, పారా అనసూయ,మిరియాల లక్ష్మీ ప్రియ,మొగుదాల వెంకటేష్ గౌడ్,బొడ్డు రాజేందర్ రెడ్డి, కాసాని అయిలమ్మ,మునుకుంట్ల జయమ్మ,బడుగు గౌరీశ్వరి,బొబ్బిళ్ళ యశోద,చింతకింది ప్రవళిక,సుర్వి జంగమ్మ,రేగలగడ్డ శిరీష,సుర్వి నికిత,బాలగోని ప్రగతి,తదితర మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతీ కార్యాలయం స్థలాన్ని పరిశీలించిన మండల ఎంపీడీవో ముత్యాలరావు సర్పంచ్ మడకం మూలమ్మ




**భద్రాద్రి జిల్లా ఆగస్టు 21 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీలో మండల ఎంపీడీవో ముత్యాల రావు, మరియు స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాల రావు, స్పెషల్ ఆఫీసర్, మరియు స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ, వారు అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ, వెంకటాపురం గ్రామ పంచాయతీ భవనం, నిర్మాణ పనులు ప్రారంభించి,కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సంబంధించిన కార్యాలయం, నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో పాత కాం ట్రాక్టర్ ను తొల గించి, మళ్లీ పనులు ప్రారంభించడానికి నూతన,భవన, నిర్మాణానికి, కొత్త,కాంట్రాక్టర్,కి, అప్ప గించి. త్వరగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఎంపీడీవో, ముత్యాల రావు, సర్పంచ్ మూలమ్మ, కి, తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియు పంచాయతీ సెక్రెటరీ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడకం,బద్రి,తాటి శ్రీను, శెట్టిపల్లి నాగేశ్వరరావు, సోయం రాజు, పంచా యతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ పాయింట్ ను ప్రారంభించిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**చౌటుప్పల్,ఆగష్టు21 (వార్త వేకువ):** చౌటుప్పల్ మండల కేంద్రంలోని 13వ వార్డు వలిగొండ చౌరస్తాలో తాటి బెల్లం టీ పాయింట్ వద్ద బిర్యాని పాయింట్ ను శుక్రవారం కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బిర్యాని పాయింట్ యజమాని మత్తృ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంగాపురం నగేష్ గౌడ్,మాధగోని శేఖర్ గౌడ్,మలిగే మల్లేష్,మొగుదాల రాకేష్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పిల్ల బుచ్చయ్య

ఘనంగా సన్మానించిన మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా-ఐలయ్య యాదవ్




**చౌటుప్పల్,ఆగష్టు21 (వార్త వేకువ) :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు,లింగోజిగూడెం మాజీ ఉప సర్పంచ్ పిల్ల బుచ్చయ్యను ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అతన్ని శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా-ఐలయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగోజిగూడెం గ్రామానికి ప్రజలకు సేవలు చేసిన సందర్భంగా పార్టీ గుర్తించి వారికి ఈ బాధ్యత అప్పజెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు,సీనియర్ నాయకులు రమణగొని శంకరయ్య మాట్లాడుతూ.. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించబడిన పిల్ల బుచ్చయ్య పార్టీకి మరియు ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మి ముత్తయ్య,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్,సీనియర్ నాయకులు పర్నే అంజిరెడ్డి,రమణగోని నరసింహ,తూర్పునూరి నరసింహ,ఊదరి రంగయ్య, ఎర్రగోని మల్లేశం,పోలపల్లి భాస్కర్,ఎర్ర నరసింహ,పిల్ల యాదయ్య,పిల్ల శ్రీకాంత్,పిల్ల సురేష్,పిల్ల శ్రీధర్,కోయిలగూడెం రవిచంద్ర,శ్రీశైలం,గుండపల్లి వెంకటరెడ్డి, రమేష్,శివశంకర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక

సమర్పించిన మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల వెంకటేష్ మంజుల యాదవ్.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఆశీస్సులు పొందిన కుటుంబ సభ్యులు పాల్గొన్న నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు.




**మేడిపల్లి, ఆగస్టు 21; (వార్త వేకువ) :** శ్రావణ శుక్రవారం సంధర్భంగా బోడుప్పల్ లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ముక్కు పుడకను సమర్పిం చారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తు లు ఆసక్తిగా వీక్షించారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి, విశ్వాసంతోనే ముక్కుపుడకను సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మీత ఫృధ్వీ యాదవ్,రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,రాసాల నర్సింగ్ రావు యాదవ్, బాల మల్లేష్ యాదవ్, శ్రీసైలం యాదవ్, సత్యనారాయణ యాదవ్, రమేష్ యాదవ్,ఆలయ కమిటి చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి,ఆలయ కమిటి సభ్యులు దేవరకొండ వీరాచారి,భక్తులు,స్థానికులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

పూర్తి బాధ్యత,అంకితభావంతో సిబ్బంది విధులు నిర్వహించాలి

సైబర్ నేరాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆదేశం




**చౌటుప్పల్,ఆగష్టు21 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో వృత్తిపరమైన పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,పోలీస్ స్టేషన్‌ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జనరల్ డైరీ(జీడీ) ఎంట్రీలు,సీసీటి ఎన్ఎస్ పనితీరు,పోలీస్ స్టేషన్ నిర్వహణ,వివిధ రిజిస్టర్లు,రికార్డులు మరియు ఇతర కార్యాచరణ అంశా లను సమగ్రంగా పరిశీలించారు.స్టేషన్‌లో రికార్డుల నిర్వ హణ, సిబ్బంది పనితీరు మరియు మొత్తం పోలీస్ స్టేషన్ కార్య కలాపాలను సమీక్షించారు.అన్ని చట్టబద్ధమైన రికార్డులు, రిజిస్టర్లు మరియు డిజిటల్ ఎంట్రీలను కచ్చితంగా, క్రమబద్ధంగా ఎప్పటి కప్పుడు నవీకరించి నిర్వహించాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. పారదర్శకమైన,జవాబుదారీతనంతో కూడిన సమర్థవంతమైన పోలీసింగ్‌కు సరైన రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, సందర్శ కుడితో మర్యాదగా, ఓర్పుతో,గౌరవప్రదంగా మరియు స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్య లను సానుభూతితో స్వీకరించి,చట్టపరమైన నిబంధనల ప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు,సైబర్ మోసాలు,ఇతర నేరాల తీరు మరియు వాటి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు,నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేరం జరిగిన తర్వాత స్పందిం చడమే కాకుండా,నేరాలను ముందుగానే నివారించడం, ప్రజలతో సమన్వయం పెంపొందించడం,సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం మరియు నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడం ఆధునిక పోలీసింగ్‌లో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు.క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యం, సమగ్ర రికార్డుల నిర్వహణ మరియు ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన సమర్థవంతమైన పోలీసింగ్‌కు ప్రాథమిక సూత్రాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ సిబ్బంది పూర్తి బాధ్యత,అంకితభావం మరియు వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డీఎస్పీ మధు సూదన్ రెడ్డి,సీఐ మన్మథ కుమార్,ఎస్ఐలు కే.యాదగిరి,డి.నర్సిరెడ్డి,అజయ్ భార్గవ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవం

కుంకుమార్చన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

మొగుదాల పావని-రమేష్ గౌడ్

చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు

బడుగు మోహన్ బాబు





**చౌటుప్పల్,ఆగష్టు21 (వార్త వేకువ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం రోజున శ్రీ వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవం మరియు కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి చౌటుప్పల పురపాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు లు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి వరలక్ష్మీదేవి వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడమే కాకుండా భక్తులచే ఏర్పాటు చేసిన వాయినాలను అందుకున్నారు.ఈ సందర్భంగా దోర్నాల సాయినాథ్ తేజస్విని దంపతులచే వరలక్ష్మీ వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు వాయినాలను సమర్పించగా,శ్రీ వరలక్ష్మీదేవి విగ్రహ దాత మరియు నైవేద్య సమర్పణ వడ్డేపల్లి శ్రీశైలం కవిత దంపతులచే ఏర్పాటు చేశారు.ఈ వరలక్ష్మి వ్రత మహోత్సవ కార్యక్రమం శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం కమిటి ఆధ్వర్యంలో నిర్వహించగా దేవస్థాన కమిటి అధ్యక్షులు బడుగు జయప్రకాష్,ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహా,సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్,కోశాధికారి బడుగు సుజాత నరసింహ,ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్,సమన్వయ కార్యదర్శి బాల్యం అనిల్ కుమార్, ధర్మకర్తల మండల సభ్యులు బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, శ్రీ గుర్రం వెంకటేశం,గోశిక స్వామి,వనం ధనుంజయ,గోశిక నరసింహ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు మేజర్ గ్రామ పం చాయతీ వార్డు సభ్యులు పెద్ది కృష్ణ, చౌటుప్పల్ చేనేత సహకారం సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్,కార్యదర్శి కాటబత్తిని భీమయ్య, కోశాధికారి బడుగు సావిత్రమ్మ మరియు సంఘ డైరెక్టర్లు, భావనాఋషి,కళానికేతన్ భజన మండలి సభ్యులు,అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**ఇట్లు :**

తమ ఆగమనాభిలాషులు గోశిక బాల నరసింహ ప్రధాన కార్యదర్శి శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం చౌటుప్పల

## పోడు సాగుదారులతో సిపిఎం నేతలు ముఖాముఖి చర్చ.

మాకు ఎరువులు ఇవ్వటం లేదు. పోడు రైతుల ఆవేదన.

పోడు రైతులైన మాకు యూరియా యాప్ లో అవకాశము లేదు. రద్దు చేయాలి రైతుల డిమాండ్.

పోడు రైతులకు యూరియా ఎరువులు ప్రభుత్వం అందించాలి.

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్.

24న కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన.




**కొనిజర్ల ఆగస్టు 21 (వార్త వేకువ) :** పోడు సాగుదారులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి అన్నవరం గ్రామాలలో పోడు రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పోడు రైతులు పాల్గొని తమ సమస్యలను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోడు రైతులు మాట్లాడుతూ తాము పోడు భూముల్లో సాగు చేస్తున్నప్పటికీ యూరియా యాప్ లో తమకు నమోదు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఎరువులు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు ఉన్న రైతులకే యూరియా యాప్ లో నవాజు చేసుకునే అవకాశం ఉండటంతో పట్టాలు లేని పోడు సాగుదారులు ఎరువులు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం.**

పోడు రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపటం సరికాదని అన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు పట్టాలు లేవనే కారణంతో యూరియా యూప్ల అవకాశం నిరాకరించడం వల్ల సాగు సమయములో ఎరువులు పొందలేక నష్టపోతున్నారని అన్నారు. పోడు రైతులకు కూడా యూరియా అందాల ప్రత్యేక విధానం రూపొందించాలని యూరియా యూత్ నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు.

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ.**

పోడు సాగుదారులకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారికి విత్తనాలు ఎరువులు ఇతర వ్యవసాయ సదుపాయాలు అందించాలని కోరారు. పట్టా లేదని కారణంతో సాగు చేస్తున్న రైతులకు ఎరువులు నిరాకరించటం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు.

**సిపిఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు.**

పోడు రైతుల ఎరువుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోడు సాగుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**అన్నవరం మాజీ సర్పంచ్ పోడు రైతు ముత్యాల నాగేశ్వరరావు.**

పోడు సాగుదారులకు యూరియా యూపులో నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని లేదా యూరియా యాప్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు లేని పోడు రైతులకు కూడా యూరియా ఇతర ఎరువులు సకాలంలో అందించాలని యాప్ కారణంగా రైతులకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని ముఖాముఖి చర్చలో పాల్గొన్న పోడు సాగుదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అన్నరపు వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి వీరభద్రం సాంబయ్య వెంకన్న అన్నవరం మాజీ సర్పంచ్ పోడు రైతు ముత్యాల నాగేశ్వరరావు శ్రీనివాసరావు రామకృష్ణ గోపి బాలాజీ వెంకన్న రవి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి,గా, గడల శ్రీనివాసరావు నియమకం

జనసేన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 21 (వార్త వేకువ) :** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలో హెల్త్ డైరెక్టర్,గా అనేక సంవత్సరాలుగా, ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నతమైన హెల్త్ డైరెక్టర్ పదవిలో కొనసాగి ఇప్పుడు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా... సేవే.... మార్గం... అనే నినాదంతో ముందుకు రావడం, రాష్ట్రంలో ఉన్నతమైన హెల్త్ డైరెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకున్న, మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు,ఆయన పార్టీలో చేరిన నాటి నుండి, పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, సూచనలతో, తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తూ నిరంతరం శ్రమిస్తూ పార్టీలో క్యాడర్ ను నాయకత్వాన్ని తయారు చేస్తూ, రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజక వర్గాలను చుట్టుముడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులతో నియోజకవర్గాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే గడల శ్రీనివాస రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు అనేక ఆర్థిక సహాయ సహకారాలు తన వంతుగా, ఎల్లప్పుడూ సేవలు అందిస్తూ,నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి ప్రజల పక్షాన ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అంటూ ముందుకు దూసుకు వెళ్తున్న గడల శ్రీనివాసరావు, ఆయన జనసేన పార్టీకి అందిస్తున్న సేవలను తెలంగాణలో పార్టీ బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తూ పార్టీలో చేరిన నాటి నుండి కార్యకర్తలను పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపిస్తూన్న నాయకుడిగా సేవకుడిగా ఉన్నటువంటి గడల శ్రీనివాసరావు, కి, జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,గుర్తించి, నూతనంగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా గడల శ్రీనివాసరావు,ని, నియమించినారు. ఈ సందర్భంగా తెలంగాణలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ శ్రేణులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి

రామన్నపేట కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన




**రామన్నపేట, ఆగస్టు 21, (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. రామన్నపేట కోర్టు ఆవరణలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మనన్ కుమార్ మిశ్రా 14 సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్‌గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం అభ్యంతరకరమన్నారు. బీసీఐ ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని పేర్కొన్నారు. బీసీఐ అధికారిక పదవిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రత, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్ట భద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్ల కు ఆదేశాలు జారీ చేయడం ఏకపక్ష, చట్టవిరుద్ధ చర్యగా ఆయన అభివర్ణించారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్‌ను శిక్షిం చడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం--1961కు విరుద్ధమన్నారు. ఆదేశాలను అనంతరం ఉపసంహరించు కున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి బీసీఐ చైర్మన్ తప్పించుకోలేరన్నారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికార స్థానాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయ విద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు, అనుమతులకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ కోల్పోయిన గౌరవం, విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎల్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, వీరమల్ల నర్సింహ, అంతటి రమేష్, అంకం నరేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
శనివారం 22 - 08 - 2026

## దళితులు, బడుగు బలహీన వర్గాల పేటలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఈనెల 24 వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముట్టడి**

**కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**సిఐటియు జిల్లా నాయకులు గౌస్ దేశాయ్ పిలుపు**

**కర్నూల్ :** రాష్ట్రవ్యాప్త సామాజిక శంఖారావం ఆటో జాతర ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా నాయకులు గౌస్ దేశాయ్ మండల కార్యదర్శి జి శ్రీధర్ అధ్యక్షులు షాజహాన్ కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ వ్యాకాస మండల నాయకులు మల్లేష్ మాసుం భాష యువజన సంఘం నాయకులు హరికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గౌస్ దేశాయ్ గారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలైనా ఇంతవరకు గ్రామీణ దళితులు పేదల కాలనీలు బాగు కాలేదంటే ఇంతకంటే



సిగ్గుచేటైన విషయం ఏమైనా ఉందా అని ఆవేదన వ్యక్తం చేశారు దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు నేటికీ సరైన స్మశాన వాటిక లేదంటే ఏమిటని ప్రశ్నించారు ఎప్పటికీ అనేక గ్రామాలలో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని వాటిని రూపుమాపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు అనేక గ్రామాలలో మహిళలకు మరుగుదొడ్లు లేక చెట్ల వెంట పుట్టల వెంట వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్మశానాలకు రోడ్డు సౌకర్యం లేక అస్తవ్యస్తంగా తయారయ్యాయని స్థలం లేక శవాలను పూడ్చిన వాటిలోనే తవ్వి మళ్లీ పూడ్చాల్సి వస్తుందని జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళితపేటకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఉన్నా ఏ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని దళిత కాలనీలో ఉన్న ప్రాథమిక స్కూళ్లలో సరైన సౌకర్యాలు లేక కాంపౌండ్ వాల్స్ లేక టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మురికి కాలువలు అస్తవ్యస్తమై మురుగునీరు రోడ్లమీద ప్రవహిస్తున్నా పట్టించుకునే నాధుడే లేడని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే స్మశాన వాటికల సమస్యలు మహిళలకు మరుగుదొడ్ల సమస్యలు మురికి కాలువలు సిసి రోడ్ల సమస్యలు త్రాగునీటి సమస్యలు ఇంటింటికి తాగునీటి పైపులైన్ఏ వేయాలని డిమాండ్ చేశారు ఈనెల 24 వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మల్లేష్ అన్నయ్యలు దానమయ్య ఆంజనేయులు బషీర్ ఎర్రమల ఆటో కార్మికులు హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లాలో శాశ్వత హైకోర్టు బెంచ్ కై నిరసన

**జిల్లాలో మూడవ రోజుకు చేరిన న్యాయవాదుల నిరసన**

**కలెక్టరేట్ సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీ**

**కర్నూలు :** కర్నూలు జిల్లాలో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తో న్యాయవాదులు చేపట్టిన నిరసన లోని భాగంగా నేటితో మూడో రోజుకు చేరుకుంది అని కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి. చంద్రుడు తెలిపారు. శుక్రవారం స్థానిక కర్నూల్ జిల్లా కోర్టు లోని న్యాయవాదుల సంఘం భవనం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి టి.మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజులుగా తాము విధులను బహిష్కరించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నుండి ఇప్పటివరకు కర్నూల్ లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని ఎటువంటి అధికారిక జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఇటీవల కొన్ని పత్రికలలో కర్నూల్లో ఒకసారి సర్కిల్ బెంచ్ లేదా ఏర్పాటుపై ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని వచ్చిన ప్రకటనను ఇప్పటివరకు ప్రభుత్వం ఖండించకపోగా మౌనాన్ని పాటించిన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో కర్నూలు జిల్లా కోర్టు ప్రాంగణము నందు యువకులం




పాదయాత్రలో కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వము ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోగా, అలాగే ఇటీవల ఆదోని లో జరిగిన సభలో కూడా కర్నూల్లో మేము 90 రోజులలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని కానీ ఇంతవరకు ఎటువంటి అడుగులు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదని అది కేవలం నోటి మాటకే పరిమితమై పోయిందని, కర్నూల్లో సాహిత హైకోర్టు బెంచ్ ఏర్పాటు కావడం కేవలం న్యాయవాదుల ప్రయోజనం కన్నా ఇక్కడి ప్రజలకు ప్రత్యక్షంగాను పరోక్షంగానూ ఎన్నో ఉపాధి అవకాశాలను వస్తాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే జీవో విడుదల చేయాలని



లేకుంటే రాబోయే రోజులలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు జే రసూల్ ఖాన్, కోశాధికారి సుమన రాణి, క్రీడల కార్యదర్శి కె ప్రభాకర్, లైబ్రరీ కార్యదర్శి మహేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఏ రామసుబ్బారెడ్డి, వై జయరాజు నాగేంద్రనాథ్, వి. నాగలక్ష్మి దేవి, కే ఓంకార్లతో షేక్ చాంద్ భాషా విజయకుమార్, బీవీ రమణారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి డి.ఎస్ రవికాంత్ ప్రసాద్ తోపాటు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2030 నాటికి బాల్య వివాహను సమూలంగా నిర్మూలించాలి

**కోనేరు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం ఏ సలీం**

**కర్నూలు :** తెలుగు రాష్ట్రాల్లో బాల్య వివాహాలు 2030 నాటికి సం మ్ములంగా నిర్మూలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నయి అని కోనేరు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం ఏ సలీం అన్నారు. శుక్రవారం కోనేరు కార్యాలయంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, ఏరియా కోఆర్డినేటర్ లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎండి, ఎం ఏ సలీం మాట్లాడుతూ,బాలల సంరక్షణకు మరింత ప్రాధాన్యం బాల్య వివాహాలు, అక్రమ రవాణా నివారణపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు.జిల్లాలో బాలల సంక్షేమం, సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. బాలల రక్షణకు సంబంధించి గ్రామ పంచాయతీ స్థాయిలో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీల ఏర్పాటు, క్రియాశీలకంగా పనిచేయించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.జిల్లా స్థాయిలో బాల్య వివాహాలను గుర్తించి అడ్డుకోవడం, ఇప్పటికే గుర్తించిన బాల్య వివాహ కేసులను పర్యవేక్షించడం, బడి మానేసిన లేదా ప్రమాదంలో ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, నైపుణ్య శిక్షణ మరియు ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సామాజిక సంక్షేమ పథకాలకు అర్హులైన బలహీన కుటుంబాలు, వ్యక్తులను గుర్తించి ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడంపై దృష్టి సారిస్తున్నారు.మతపెద్దల ద్వారా




బాలల రక్షణపై ప్రతిజ్ఞలు చేయించడం, మతపరమైన ప్రదేశాల వద్ద అవగాహన బోర్డులు ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ లేదా డిజిటల్ మాధ్యమాల్లో దోపిడీకి గురైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలను కూడా పర్యవేక్షిస్తున్నారు.ఇక బాలికలు, బాలుర అక్రమ రవాణా కేసులను గుర్తించడం, వాటిపై న్యాయపరమైన చర్యలకు కేసులను అనుసంధానం చేయడం, బాధిత పిల్లలకు అవసరమైన రక్షణ, సహాయ సేవలు అందించడం వంటి అంశాలను కూడా జిల్లా స్థాయి కార్యక్రమాల్లో చేర్చారు. అదేవిధంగా పిల్లల రక్షణపై అవగాహన కల్పించేందుకు రక్షక్ వర్క్‌షాప్‌లు నిర్వహించడంపై కూడా దృష్టి పెట్టారు.కర్నూలు జిల్లాలో బాల్య



వివాహాల నివారణకు ప్రభుత్వ శాఖలు, పోలీసులు, బాలల సంరక్షణ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయి కమిటీలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో బాల్య వివాహాలపై ఫిర్యాదులు పెరగడంతో అధికారులు ఇప్పటికే అవగాహన, నిరోధక చర్యలను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మౌనిక, నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్, జాకీర్, కర్నూల్ సీనియర్ ఏరియా కోఆర్డినేటర్లు రామాంజనేయులు, మునుస్వామి, ఏరియా కోఆర్డినేటర్లు సవరయ్య, ఈరన్న, వన్నూరు వలి, సురేందర్లు పాల్గొన్నారు.

## కర్నూల్ జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ( ఏపీ ఆర్ ఎస్ ఏ ) కీ జిల్లా ఎన్నికలు

**సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక**

**కర్నూల్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కర్నూల్ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ కీ ఎలక్షన్ కాల పరిమితి పూర్తి అవ్వడం వల్ల జిల్లా కీ ఎలక్షన్ షెడ్యూల్ మేరకు ఈ రోజు 21-08-26 వ తేది కర్నూల్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కీ ఎలక్షన్స్ ను జరుపడమైనది. ఈ ఎలక్షన్స్ లో క్రింది తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైంది.

అధ్యక్షులు - వి.గిరికుమార్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్, ఎమ్మిగనూరు.

అసోసియేట్ అధ్యక్షులు - డి.రవి కుమార్, తహసీల్దార్, కర్నూల్ అర్బన్.

**ఉపాధ్యక్షులు :-**

1.ఎమ్.లోకేశ్వర రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, గూడూరు.
2.కె.శివమ్మ, డిప్యూటీ తహసీల్దార్, డీఎస్ఓ ఆఫీస్, కర్నూల్.
3.డి .నిజముద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ , హొళగుంద.
4.కె .సాయి వీనిత యాదవ్ , డిప్యూటీ తహసీల్దార్, చిప్పగిరి.

సెక్రటరీ - ఎమ్ .వెంకట రాజు, డిప్యూటీ తహసీల్దార్, ఎన్



హెచ్ అమరావతి, కర్నూల్.

ఆర్గనైజషన్ సెక్రటరీ - సి జగదీశ్వరా రావు , సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్, కర్నూల్

**స్పోర్ట్స్ ం కల్చరల్ సెక్రటరీ -**

ఆర్ .దినోజ్ కుమార్ రాజశేఖరాన్, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్, కర్నూల్.

**జాయింట్ సెక్రెటరీస్ :-**

1.బి .భీమేష్, డిప్యూటీ తహసీల్దార్, ఎం.ఎల్.ఎస్ పాయింట్, ఆదోని.
2.ఎస్ .నూర్ అహమ్మద్ ఓఎస్ కల్లూరు .
3.వి .వీరేష్, సీనియర్ అసిస్టెంట్ (ఎలక్షన్స్ ), పత్తికొండ.



4 బి ఎల్.కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దార్ (చెక్ పోస్ట్ ) డీఎస్ఓ ఆఫీస్, కర్నూల్ .

5. ట్రెజరర్ - ఎంవి.సునీల్ కుమార్ , సీనియర్ అసిస్టెంట్ ఆర్డిఓ ఆఫీస్, కర్నూల్.

**ఈసీ మెంబెర్స్ :-**

1.టీ .రాందాసు మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మద్దికేర.
2.కె .సేసిశేఖర్ రావు , డిప్యూటీ తహిసల్దార్, నందవరం .
3.కె .రఘునాథ్ డిప్యూటీ తహిసల్దార్, ఎస్ డి సి- హెచ్ఎన్ ఎస్ఎస్- యూనిట్, కర్నూల్.
4.ఐ.వేణు గొప్ప రావు, ఆర్డీవో ఆఫీస్, కర్నూల్.

వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కర్నూలుకు శాశ్వత హైకోర్టు బెంచ్ సాధించే వరకు పోరాటం ఆగదు

**శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం న్యాయవాదుల పోరాటం**

**కొండారెడ్డి బురుజు నుంచి కలెక్టరేట్ వరకు**

**న్యాయవాదుల బైక్ ర్యాలీ**




**కర్నూల్ :** కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై కర్నూలు బార్ అసోసియేషన్ మరోసారి తన ఉద్యమాన్ని ఉధృతం చేశారు. న్యాయవాదులు కొండారెడ్డి బురుజు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ భారీ ఎత్తున




నిర్వహించారు. బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ సమావేశంలో న్యాయవాదులు ముక్తకంఠంతో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు మద్దతు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి న్యాయపరమైన సమతుల్యత కల్పించేందుకు కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం సముచితమని న్యాయవాదులు పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు ఓంకార్, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది జయరాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో న్యాయవాదులు నిరంతరం ఉద్యమాలు చేస్తున్నారని వారు గుర్తుచేశారు. శ్రీబాగ్ ఒప్పందంలోనూ ఈ ప్రాంత ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు ఉన్నప్పటికీ, ఇన్నేళ్లుగా కర్నూలుకు తగిన న్యాయం జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల కర్నూలులో 90 రోజుల్లో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు వార్తలు రావడంతో న్యాయవాదుల్లో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు చేస్తుందా? లేక శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తుందా? అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బార్ అసోసియేషన్ కోరింది.90 రోజుల్లో కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ సాధనలో భాగంగా మూడు రోజుల పాటు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి, నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు . ప్రభుత్వం శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కర్నూలు బార్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు.కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొని ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు."కర్నూలుకు శాశ్వత హైకోర్టు బెంచ్ సాధించే వరకు పోరాటం ఆగదు" అని బార్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు.

## 19వ వార్డులోని శిరిడి సాయి నగర్ కు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**కెవిపిఎస్ డిమాండ్**



**కర్నూల్ :** కర్నూల్ నగరంలోని 19వ వార్డు నందు గల శిరిడి సాయి నగర్ నందు సామాజిక శంఖారావం పాదయాత్ర జరిగినది. ఈ పాదయాత్ర సందర్భంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అనేక సమస్యలనుకెవిపిఎస్ బృందానికి తెలిపారు.కెవిపిఎస్ నగర అధ్యక్షులు జిఎస్ రాజు నగర నాయకులు జయరాజు రాధాకృష్ణ వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు. నాయకులు యేసు రాజు జయరాజు రాధాకృష్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాలనీలో గుడిసెలు వేసుకొని కనీస మౌలిక సదుపాయాలు లేక దుర్బలమైన జీవితము జీవిస్తున్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని తాగునీరు కరెంటు సౌకర్యం రోడ్లు కాలువలు లేక కాలనీ ప్రజలు 30 సంవత్సరాలుగా నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న దళితుల తలరాతలు మారడం లేదు దళిత కాలనీలు అభివృద్ధి చెందడం లేదు దళితులు ఇంకా రెండవ తరగతి పౌరులు గాని బతుకుతున్నారు వీరిని మరింత వివక్షతకు గురి చేస్తున్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళిత వాడల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే ఆగస్టు 24 వ తారీకు కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో వీధి ప్రజలందరూ పాల్గొని కలెక్టరేట్ మహా ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## "అర్ధరాత్రి 12 గంటలకు దళితులకు త్రాగునీరు ఇవ్వడమా" ?

**ఇది ముమ్మాటికి వివక్షతనే - కెవిపిఎస్**



**కల్లూరు :** కర్నూలు నగరంలోని పెద్దపాడు వార్డు నందు సామాజిక శంఖారావం లో భాగంగా కెవిపిఎస్ బృందం పాదయాత్ర చేయడం జరిగినది. ఈ పాదయాత్ర సందర్భంగా ప్రజలు అనేక రకాలైనటువంటి సమస్యలను బృందానికి తెలియజేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ , కెవిపిఎస్ జిల్లా నాయకులు టి రాముడు, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం భాస్కర్ నగర నాయకులు, గోపి, నాగరాజు మేస్త్రి, నాగరాజు, రాజు, వార్డు నాయకులు పాల్గొన్నారు. పిఎస్ రాధాకృష్ణ, టి రాముడు, ఎం భాస్కర్, గోపి, మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలు తెలియజేశారు ప్రధానంగా త్రాగునీటి సమస్య చాలా జటిలంగా ఉన్నదని ఉదయము నుండి సాయంకాలం వరకు కష్టపడి పని చేసుకుని నిద్ర లేక నీటి కొరకు అర్ధరాత్రి 12 గంటల వరకు మేలుకోవాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. సిసి రోడ్లు కాలువలు నిర్మించాలని కోరారు. సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇవ్వాలని ఇల్లు లేని ప్రతి దళితునికి రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని దళితవాడకు స్మశానవాటికఏర్పాటు చేయాలని ఇల్లు నిర్మించుకొనుటకు పది లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని దామోదరం సంజీవయ్య గారి బాయ్స్ హాస్టల్ కు అలాగే పార్కుకు ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. మహిళలకు సామూహిక మరుగుదొడ్లు లేక బహిర్భూమికి వెళ్తున్నారు మహిళలకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 24వ తారీఖున జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు ప్రజలంతా భాగస్వామిలై కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.

## కల్లూరులో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం





**కల్లూరు :** శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని అర్బన్ 33వ వార్డు పరిధిలోని పాత కల్లూరులో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకు మార్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటరమణ, ఈవో గురెడ్డి, పూజారి వేణుగోపాల్, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## నేడు"మన" నంద్యాలలో ప్రథమ రాయలసీమ జోనల్ తైక్వాండో పోటీలు

**నంద్యాల :** ఉమ్మడి కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో నేడు" మన" నంద్యాల జిల్లాలలో ప్రథమ రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్ టి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి సర్దార్ తెలిపారు. శుక్రవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్ టి చంద్రమౌళి జిల్లా కార్యదర్శి సర్దార్ ఆధ్వర్యంలో మంగళవారం ఒక కార్యక్రమంలో మాజీ చైర్మన్ అంతర్జాతీయ లైన్స్ సంస్థ వైస్ జిల్లా గవర్నర్ డాక్టర్ రవికృష్ణ పోటీల నిర్వహణ కార్యదర్శి రియాజ్, శిక్షకులు బాలకృష్ణ , షానవాజ్ లతో కలసి పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో తైక్వాండో క్రీడా ఒలంపిక్స్ లో గుర్తింపు పొందిన క్రీడా అన్నారు.తైక్వాండో లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు టోర్నమెంట్లో పాల్గొని తమ ప్రతిభను నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను సాధించాలని అన్నారు. ఈ పోటీలలో మీరు పాల్గొనడం ద్వారా తమ ప్రావీణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి మంచి అవకాశం కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క తైక్వాండో శిక్షకులు తమ తమ క్రీడాకారులను ఇందులో పాల్గొనేలా చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.23 వ తేదీన ఆదివారం సాయంత్రం బహుమతుల కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు సీనియర్ తైక్వాండో క్రీడాకారులు సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మీరు 'ఇందిరమ్మ ఇళ్ల'కు అర్హులేనా - చెక్ చేసుకోండిలా!

**క్యూర్ పరిధిలో మొత్తం 60,720 దరఖాస్తులపై**

**సమగ్రమైన 360 డిగ్రీల పరిశీలన**

**సుమారు 40,000 దరఖాస్తుదారులు అర్హులు**

**ఈ నెల 25వ తేదీన తుది జాబితా విడుదల**



హైదరాబాద్ నగర పరిధిలోని 16 నియోజకవర్గాల్లో 7,340 'ఇందిరమ్మ' ఇళ్ల మొదటి విడత కేటాయింపునకు సంబంధించి దరఖాస్తుదారుల అర్హతపై ప్రభుత్వం ప్రాథమిక నిర్ణయం తీసుకుంది. మొత్తం 60,720 దరఖాస్తులపై సమగ్రమైన 360 డిగ్రీల పరిశీలన నిర్వహించగా, సుమారు 40,000 మంది దరఖాస్తుదారులు అర్హులుగా తేలారు. అభ్యంతరాలను తెలియజేయడానికి ప్రభుత్వం 23వ తేదీ సాయంత్రం వరకు గడువు విధించింది. ఈ అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత 25వ తేదీన తుది జాబితా విడుదల చేస్తుంది. ఆ తర్వాత 27 నుంచి 30వ తేదీల మధ్య జరిగే లాటరీ ప్రక్రియ ద్వారా ఈ జాబితా నుంచి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.'360-డిగ్రీల' సర్వేలో దరఖాస్తుదారు హైదరాబాద్‌లో పదేళ్లుగా ఉంటున్నారా వారి ఆస్తులు, వాహనాల వివరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అర్హతను నిర్ధారిస్తారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలోనూ ఇదే పద్ధతిని అనుసరించారు. అప్పట్లో 72 లక్షల దరఖాస్తులను పరిశీలించగా, 40 లక్షల దరఖాస్తులు అనర్హమైనవిగా తేలాయి.విద్యుత్ లేదా నీటి బిల్లులు దరఖాస్తుదారుడి పేరు మీద ఉన్నాయా అని అధికారులు తనిఖీ చేస్తారు. వీటిలో ఏ ఒక్కటి ఉన్నా సరే, వారికి ఇల్లు లేదా స్థలం ఉన్నట్లుగా భావించి అనర్హులుగా ప్రకటిస్తారు.రాష్ట్రంలో ఎక్కడైనా దరఖాస్తుదారుకు భూమి ఉందేమోనని కూడా తనిఖీ చేస్తారు. ప్రస్తుతం అనర్హులుగా తేలిన వారిలో చాలా మందికి ఈ కారణం వల్లే అనర్హత వచ్చినట్లు గుర్తించారు.ఓ దరఖాస్తుదారుడు తన పేరు మీద భూమిని 3 నెలల కిందట రూ.40 లక్షలకు విక్రయించాడు. ప్రస్తుతానికి తన దగ్గర భూమి లేదు. కానీ అతని వద్ద ఆ మేరకు డబ్బు ఉందని ఆ దరఖాస్తుదారుడిని అనర్హుడిగా ప్రకటించారు.జీవనోపాధి కోసం వినియోగించే సరుకు రవాణా వాహనం కలిగిన వ్యక్తులు అర్హులుగా పరిగణించారు. కానీ ఒకవేళ అటువంటి వాహనాలు రెండు లేదా అంతకంటే ఎక్కువ కలిగి ఉంటే అనర్హత కిందకు వస్తుంది.పన్ను చెల్లింపుదారులు, గతంలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు సొంత ఇల్లు ఉన్నవారిని అనర్హులుగా ప్రకటించారు.

**ఇలా చెక్ చేసుకోవాలి :**

మీరు https://tghb.telangana.gov.in/curestatus వెబ్‌సైట్‌లో మీ దరఖాస్తు స్థితిని తనిఖీ చేసుకోవచ్చు. అలాగే అక్కడే మీ అభ్యంతరాలను కూడా నమోదు చేయవచ్చు.అప్లికేషన్ నంబర్, ఆధార్ లేదా మొబైల్ నంబర్ వంటి ఏదైనా ఒక ఎంపికను ఎంచుకుని, పక్కన ఉన్న బాక్స్‌లో సంబంధిత వివరాలను నమోదు చేసి, సెర్చ్ బటన్‌పై క్లిక్ చేయాలి. అప్లికేషన్ నంబర్, పేరు, ఏ నియోజకవర్గానికి ప్రాజెక్టు, స్టేటస్‌తో పాటు అభ్యంతరాలు ఉంటే క్లెయిమ్ చేసుకునేలా వస్తుంది.అర్హత లేని దరఖాస్తుదారులు 'క్లెయిమ్ చేయండి' అనే ఎంపికతో 'అనర్హులు'గా గుర్తిస్తారు. దీనిపై క్లిక్ చేస్తే అనర్హతకు గల నిర్దిష్ట కారణాలు తెలుస్తాయి.ఎవిడెన్స్ డీటెయిల్స్ కాలమ్‌లో మీ పేరు మీద నమోదైన భూమి లేదా ఇల్లు వంటి అనర్హతకు గల కారణాలు పేర్కొంటారు. సమాచారం తప్పుగా ఉంటే మీరు కింద అందించిన బాక్సులో కారణాలను పేర్కొని, సహాయక పత్రాలను అప్‌లోడ్ చేయాలి.అర్హత ఉన్న దరఖాస్తుదారులకు సంబంధించిన సమాచారం తప్పుగా నమోదైతే వివరాలను సరిదిద్దడానికి ఒక అవకాశం ఉంది.

# గోదావరి నదిలో విహారయాత్ర

**10 రోజుల్లో హౌస్‌బోట్ ప్రారంభం**

**రాజమహేంద్రవరంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న హౌస్‌బోటు**

**దీనిని ఆనుకుని క్యాండిల్ లైట్ డిన్నర్‌కు వీలుగా ఫ్లోట్ ఇన్ డైన్**

**రాజమహేంద్రవరంలో పది రోజుల్లో అందుబాటులోకి రానున్న హౌస్‌బోట్**



గోదావరి నదిపై హౌస్‌బోట్ అనుభవాలు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని దిండి, కోనసీమల పచ్చని బ్యాక్‌వాటర్స్ చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. కొబ్బరి తోటలు, చిన్న ద్వీపాలతో నిండిన ప్రశాంతమైన పాయల గుండా సాగే ఈ క్రూజ్‌లు, కేరళ బ్యాక్‌వాటర్స్‌ను పోలిన పగటిపూట పర్యటనలు, రాత్రి బసలను అందిస్తాయి.గోదావరి నదిలో విహారయాత్ర (క్రూయిజ్) అంటే అందరికీ ఇష్టమే. ఇప్పటివరకు కేవలం చిన్న పడవ ప్రయాణం మాత్రమే అందుబాటులో ఉండేది. కేరళ తరహాలో హౌస్‌బోట్‌లో రోజంతా గడిపే అద్భుతమైన అనుభూతిని పొందాలనుకునే వారి కోసం, ప్రస్తుతం విజయవాడ, కోనసీమలోని దిండి వద్ద హౌస్‌బోట్లు అందుబాటులో ఉన్నాయి. త్వరలో రాజమహేంద్రవరంలో కూడా ఈ సదుపాయం రాబోతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అందమైన, క్యాప్సూల్ ఆకారపు హౌస్‌బోట్ ఒకటి స్థానిక సరస్వతీ ఘాట్‌కు చేరుకుంది. దీనిలో గరిష్టంగా 15 మంది ప్రయాణించే సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రారంభంలో ఎనిమిది మందికి మాత్రమే అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.ఈ హౌస్‌బోట్‌లో పడక, చిన్న ఫ్రిజ్, టీవీ, ఏసీ బాత్రూమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. నదిలో ప్రయాణిస్తున్నప్పుడు, చుట్టూ ఉన్న అద్దాల కిటికీల ద్వారా ప్రయాణికులు ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చు. ఈ పడవను నదీ తీరం నుంచి సుమారు 100 మీటర్ల దూరంలో నిలిపి ఉంచుతారు. సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాల్లో గంటసేపు సాగే విహారయాత్రలు (క్రూయిజ్‌లు) అందుబాటులో ఉంటాయి. పడవలో బస చేసే వారికి ఉచిత అల్పాహారం అందిస్తారు. అభ్యర్థన మేరకు మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాలను సిబ్బంది ఏర్పాటు చేస్తారు.దీనికి సంబంధించిన ధరలు సాధారణ రోజుల్లో 24 గంటలకు సుమారు రూ.7,500 వారాంతాల్లో (వీకెండ్స్) రూ.10,000గా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం పర్యాటక శాఖ నుంచి అనుమతి కోసం వేచి చూస్తున్నారు. అనుమతి ప్రక్రియ వారం లేదా పది రోజుల్లో పూర్తవుతుందని తూర్పు గోదావరి జిల్లా పర్యాటక శాఖ అధికారి వెంకటాచలం తెలిపారు.చిన్న కుటుంబాలు రాత్రివేళ నదీ జలాల మధ్య, కొవ్వొత్తుల వెలుగులో వేడుకలు జరుపుకునేందుకు వీలుగా "ఫ్లోట్-ఇన్-డైన్" సదుపాయాన్ని ప్రవేశపెట్టారు. నాలుగు వైపులా తెరిచి ఉండి, పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ అమర్చిన ఈ నిర్మాణం నదిలో 300 మీటర్ల దూరంలో ఉంటుంది. ఇది ప్రతిరోజూ సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పనిచేస్తుంది, గంటల ప్రాతిపదికన స్లాట్లు కేటాయించారు. అతిథులు తమకు కావలసిన ఆహారం, ఇతర సామాగ్రిని స్వయంగా తెచ్చుకోవాలి. నిర్వాహకులు పర్యాటకులను స్పీడ్ బోట్ ద్వారా "ఫ్లోట్-ఇన్-డైన్" ప్రదేశానికి తీసుకెళ్తారు. దీనికి సాధారణ రోజుల్లో గంటకు సుమారు రూ.2,500, వారాంతాల్లో రూ.4,000 వరకు ఛార్జీలు ఉండే అవకాశం ఉంది.

# ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ప్రమాద ఘంటికలు : హైకోర్టు

**ఉచిత పథకాలతో ఆర్థికంగా ప్రమాదమన్న హైకోర్టు**

**పదవీ విరమణ అనంతరం బెనిఫిట్స్ రాక కోర్టును ఆశ్రయిస్తున్నారన్న న్యాయస్థానం**

**ప్రభుత్వ కౌంటర్‌లో సరైన వివరాలు లేవంటూ**

**తదుపరి విచారణ సోమవారానికి వాయిదా**

**కల్యాణలక్ష్మీ పథకం స్టేపై హైకోర్టు విచారణ**

ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పింఛన్లు, ఇతర బెనిఫిట్లు ఇవ్వడం లేదంటూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులను ఆశ్రయిస్తున్నారని న్యాయస్థానం పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేనప్పటికీ పన్నుల చెల్లింపు వల్ల వచ్చే ఆదాయాన్ని ఉచితాలకు ఉపయోగించడం సరికాదని ధర్మాసనం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది.భూసేకరణలో భాగంగా భూమి కోల్పోయిన బాధితులకు అందించే పరిహారానికి సంబంధించిన వివరాలను దాఖలు చేయాలంటూ హైకోర్టు బుధవారం జరిపిన విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌ను ఆదేశించింది. వివరాలు సమర్పించడానికి సమయం కావాలని గురువారం నాటి విచారణ సందర్భంగా ఏఏజీ ధర్మాసనాన్ని కోరారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని, బడ్జెట్‌లో ఈ పథకాలకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉన్నాయని ఏజీ వాదించారు.ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు లేవంటూ హైకోర్టు తప్పు పట్టింది. ఆర్టికల్ 162ను అఫిడవిట్‌లో ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. సంబంధం లేని ఆర్టికల్‌ను ప్రస్తావిస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయడం తప్పు కాదా అని ప్రశ్నించింది. పొరపాటున అలా జరిగిందని ఏఏజీ ఒప్పుకోవడంతో దాన్ని సరిదిద్ది సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని అప్పుడే తదుపరి వాదనలు వింటామని న్యాయస్థానం స్పష్టం చేసింది.అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చెల్లింపులకు నిధుల కొరత ఉందని కోర్టుకు హాజరైన అధికారులు పేర్కొన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయకంగా మార్చి, ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వినియోగించవచ్చని కోర్టు సూచించింది. తాము ఏ రాజకీయ పార్టీని లేదా విధానాన్ని విమర్శించడం లేదని, కేవలం 2014 నుంచి కల్యాణలక్ష్మి పథకంపై జరిగిన వ్యయం వివరాలను మాత్రమే కోరుతున్నామని హైకోర్టు స్పష్టం చేసింది. స్టే ఉత్తర్వును ఎత్తివేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరగా, పూర్తి వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన 8 ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపున వాదిస్తూ అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ ఈ పిటిషన్ విచారణార్హం కాదని వాదించారు. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే పిటిషన్ల ద్వారా సవాలు చేయొచ్చని



ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా కల్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలులో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ఏఏజీ వాదనల సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి ఈ పథకాల అమలుకు ఉన్న చట్టపరమైన ప్రాతిపదికపై వివరణ కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్థిక శాఖ ఆమోదాలు సరిపోతాయా అని ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని, శాసనసభ ఈ కేటాయింపులను ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏఏజీ నొక్కి చెప్పారు. పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ చట్టపరమైన అనుమతి లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను వినియోగించకూడదని వాదించారు. తన వాదనలను కొనసాగిస్తూ, ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశామని పిటిషనర్ లేవనెత్తిన నిర్దిష్ట అంశాలను ప్రస్తావిస్తూ సమగ్రమైన కౌంటర్ అఫిడవిట్‌ను సమర్పిస్తామని ఏఏజీ హామీ ఇచ్చారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడి

**మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీపై హత్యాయత్నం కేసు!**

**తన పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నావంటూ స్థిరాస్తి వ్యాపారిపై సుమంత్ ఆగ్రహం**

**తన అనుచరులతో కలిసి దాడి చేశారని వ్యాపారి ఫిర్యాదు -**

**కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు**

తన అనుచరులతో కలిసి మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ దాడికి పాల్పడ్డారని హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గోంగిడి హరికృష్ణ గురువారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హత్యాయత్నం కేసు (జీరో ఎఫ్ఐఆర్) నమోదు చేసి, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని చెంగిచర్ల ఆర్టీసీ కాలనీకి చెందిన హరికృష్ణ రియల్ ఎస్టేట్ వ్యాపారి.గత నెల 30న సాయంత్రం 5 గంటలకు అర్జెంటుగా మాట్లాడాలంటూ హరికృష్ణకు సుమంత్ ఫోన్ చేశారు. ఇప్పుడే ఊరి నుంచి వచ్చా, మరుసటి రోజు కలుస్తానని హరికృష్ణ చెప్పినా వినలేదు. తర్వాత హరికృష్ణ స్నేహితుడు రాము కూడా ఫోన్ చేసి రమ్మని పిలిచాడు. దీంతో బాధితుడు తన స్నేహితుడు కిరణ్‌తో కలిసి అదే రోజు రాత్రి 9.45 గంటలకు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలోని రాము ఆఫీస్‌కు వెళ్లారు. అక్కడ రాముతో పాటు సుమంత్ కూడా ఉన్నారు. బాధితుడు కనిపించగానే తన పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నావంటూ సుమంత్ ఆగ్రహం వ్యక్తం చేసి దుర్భాషలాడాడు. అనంతరం ఇనుపరాడ్‌తో హరికృష్ణపై దాడికి పాల్పడ్డారు.ఎడమ చేతికి సర్జరీ : బాధితుడిని కొట్టి చంపేయాలంటూ తన అనుచరులతో కలిసి దాడి చేయించారు. అప్పటికే బాధితుడి ఎడమ చేతికి ఫ్యాక్చర్, తీవ్ర గాయాలు అయ్యాయి. నోట్లో నుంచి రక్తం వాంతులు అయ్యాయి. అక్కడికి వచ్చిన ఇద్దరు కానిస్టేబుళ్లు బాధితుడిని అదే రోజు రాత్రి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.



అనంతరం కేసు నమోదు చేయడానికి చికిత్స తీసుకొని మళ్లీ వస్తానని హరికృష్ణ చెప్పి వెళ్లిపోయారు.ఎడమ చేతికి గాయం తీవ్రం కావడంతో చెంగిచర్లలోని ఓ ఆసుపత్రిలో సిమెంట్ పట్టీ వేశారు. చేతి నొప్పి తగ్గకపోవటంతో ఈ నెల 10న ఉప్పల్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రిలో చేతికి సర్జరీ చేయించుకున్నారు. అనంతరం గాయాల నుంచి కోలుకోవడంతో తనపై దాడికి పాల్పడిన సుమంత్, మహేందర్ రెడ్డి, రాము ప్రశాంత్, అరుణ్ కుమార్ రెడ్డి, కార్తిక్ సహా మరికొందరిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

# తిరుమలలో ఇక వన్యప్రాణుల భయమొద్దు

**భక్తుల భద్రత కోసం రంగంలోకి 'రోబో డాగ్'**

**తిరుమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికల గుర్తింపు**

**ప్రయోగాత్మకంగా నాలుగు కాళ్ల 'రోబో డాగ్' వినియోగం**

**కారు చీకటి, దట్టమైన పొగమంచులోనూ పసిగట్టే టెక్నాలజీ**



తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తుల భద్రతపై టీటీడీ మరింత దృష్టి సారించింది. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు సరికొత్త సాంకేతికతను వినియోగిస్తోంది. ఇందులో భాగంగా అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే నాలుగు కాళ్ల 'రోబో డాగ్'ను ప్రయోగాత్మకంగా రంగంలోకి దించింది.మనుషులు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండే కొండకోనల్లో ఈ రోబో సునాయాసంగా తిరుగుతుంది. చెన్నైకి చెందిన ఓ స్టార్టప్ కంపెనీ ఈ రోబో డాగ్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. తిరుమలలోని పద్మావతి అతిథి గృహం వద్ద ఈ ఆధునిక రోబో పనితీరును టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పరిశీలించారు. రోబో పనితీరు అద్భుతంగా ఉందని వారు కితాబిచ్చారు.చీకటిలోనూ పక్కాగా గుర్తింపు : అలిపిరి-తిరుమల నడక మార్గానికి అనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో చిరుతలు, ఇతర క్రూర జంతువుల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈ రోబో డాగ్ కారు చీకటిలో, దట్టమైన పొగమంచు లాంటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం వన్యప్రాణుల కదలికలను కచ్చితంగా గుర్తిస్తుంది. మెట్లు, రాళ్లు, గుట్టలు ఉన్న దారుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా చాలా సులభంగా పయనించగలదు.భక్తులు రాకపోకలు సాగించే ప్రాంతం వైపు జంతువులు వస్తే, ఈ రోబో వెంటనే యాక్టివ్ అవుతుంది. కంట్రోల్ రూమ్‌తో పాటు పెట్రోలింగ్ సిబ్బందికి జియో ట్యాగ్‌తో కూడిన అలర్ట్ పంపుతుంది. లైవ్ వీడియో, థర్మల్ ఫీడ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఇందులో ఉన్న సౌండ్, లైట్ యూనిట్లను ఉపయోగించి, జంతువులను తాకకుండానే తిరిగి అడవిలోకి మళ్లించేలా దీన్ని డిజైన్ చేశారు.ఈ ఆధునిక రోబో డాగ్ విలువ ఒక్కొక్కటి సుమారు రూ. 20 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు ఉంటుందని అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. ప్రస్తుతం ఒక రోబోను 20 రోజుల పాటు ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నామని చెప్పారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, వచ్చే నెలలో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో అటవీ ప్రాంతంలో భక్తుల భద్రత కోసం దీన్ని పూర్తిస్థాయిలో వినియోగించబోతున్నట్లు ఆయన వెల్లడించారు.ఐ

# చెక్ బౌన్స్ కేసు: జనగామ కోర్టు సంచలన తీర్పు.. రూ.1.2 కోట్ల జరిమానా

**చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, భారీ జరిమానా**

**2013లో తీసుకున్న కోటి రూపాయల అప్పు వ్యవహారంలో వివాదం**

**రూ.80 లక్షల చెక్కులు బౌన్స్ కావడంతో కోర్టును ఆశ్రయించిన బాధితుడు**

**నిందితుడికి రూ.1.20 కోట్ల జరిమానా.. చెల్లించకుంటే మరో 6 నెలల జైలు**



దశాబ్ద కాలం నాటి ఆర్థిక వివాదానికి జనగామ కోర్టు సంచలన తీర్పుతో ముగింపు పలికింది. కోటి రూపాయల అప్పుకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తిని దోషిగా తేలుస్తూ, ఏడాది జైలు శిక్షతో పాటు రూ.1.2 కోట్ల భారీ జరిమానా విధించింది. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని స్పష్టం చేసింది.జనగామ పట్టణంలోని గుండ్లగడ్డకు చెందిన మెండె సప్తగిరి, స్టేషన్ రోడ్‌కు చెందిన గజ్జి మధు దగ్గర 2013 మార్చి 18న రూ.కోటి అప్పుగా తీసుకున్నారు. రెండు నెలల్లో అసలు తిరిగి చెల్లిస్తానని, మూడేళ్ల పాటు తన వ్యాపారంలో వచ్చే లాభాల్లో వాటా ఇస్తానని అప్పట్లో ఒప్పందం చేసుకున్నారు.అయితే, ఒప్పందం ప్రకారం డబ్బు చెల్లించడంలో సప్తగిరి విఫలమయ్యారు. ఈ క్రమంలో, 2018 డిసెంబర్ 2న గజ్జి మధుకు రూ.80 లక్షల విలువైన రెండు చెక్కులను (ఒక్కొక్కటి రూ.40 లక్షల చొప్పున) అందజేశారు. అదే రోజు మధు ఆ చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేయగా, సప్తగిరి ఖాతాలో తగినంత నగదు లేకపోవడంతో అవి డిసెంబర్ 4న బౌన్స్ అయ్యాయి.దీంతో మోసపోయానని గ్రహించిన మధు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ ఫిర్యాదుపై సీసీ 45/2014 కింద కేసు నమోదు చేసిన పోలీసులు, సప్తగిరిని నిందితుడిగా చేర్చారు. సుదీర్ఘ కాలం పాటు సాగిన ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న జనగామ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయాధికారి జి. శశి.. సప్తగిరిని దోషిగా నిర్ధారించారు. అతనికి ఏడాది జైలు శిక్షతో పాటు, రూ.1.2 కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తన తీర్పులో స్పష్టం చేశారు.

# హిజ్రా వేషంలో ఇంట్లోకి చొరబడి మహిళపై అత్యాచారం



ట్రాన్స్‌జెండర్‌గా నటిస్తూ ఓ వ్యక్తి ఇంట్లోకి చొరబడి, ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ముంబై పోవైలోని ఓ విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 19న జరిగిందీ ఘటన. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, అనిల్ శేషారావు షిండే (28) అనే వ్యక్తి చీర కట్టుకుని, తాను ట్రాన్స్‌జెండర్‌నని చెప్పి పోవైలోని ఓ ఫ్లాట్‌లోకి ప్రవేశించాడు. ఇంట్లో అనారోగ్యంతో ఉన్నవారికి దిష్టి తీస్తానని లేదా పిల్లలు లేనివారికి పూజలు చేస్తానని నమ్మించి లోపలికి వెళ్లాడు. లోపలికి వెళ్లిన తర్వాత మహిళను బెడ్రూమ్‌లోకి తీసుకెళ్లి బెదిరించాడు. పూజ చేస్తున్నట్లు నటిస్తూ, ఆమె తలపై చేయి పెట్టి, నీళ్లు చల్లి కింద పడుకోమని చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఇంట్లో నుంచి కొంత డబ్బు తీసుకుని పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదుతో పోవై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుమారు 100 సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి, నిందితుడు ఆటోలో థానేలోని కల్వా ప్రాంతానికి పారిపోయినట్లు గుర్తించారు. ఆగస్టు 20న తెల్లవారుజామున అతడిని అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడు ట్రాన్స్‌జెండర్ కాదని, పురుషుడేనని పోలీసులు తేల్చారు. గతంలో కూడా ఇటువంటి నేరాలకు పాల్పడ్డాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు



అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండివెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఆగస్టులో టాటా కార్లపై భారీ డిస్కౌంట్లు ఏ మోడల్‌పై ఎంత తగ్గింపు అంటే

**కర్వ్ ఈవీపై 2025 మోడల్ స్టాక్‌కు భారీ డిస్కౌంట్లు**

**టియాగో ఈవీ, పంచ్ ఈవీపై రూ.1.45 లక్షల వరకు ప్రయోజనాలు**

**నెక్సాన్ ఐసీఈపై రూ.90,000 వరకు ప్రయోజనాలు**

**ఆల్ట్రోజ్‌పై రూ.70,000 వరకు ప్రయోజనాలు**

**హారియర్, సఫారీపై రూ.70,000 వరకు ఆఫర్లు**



కారు కొనుగోలు చేయాలనుకునేవారికి టాటా మోటార్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆగస్టు నెలలో పలు మోడళ్లపై భారీ డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, స్క్రాపేజ్ ప్రయోజనాలు, లాయల్టీ బెనిఫిట్స్‌ను అందిస్తోంది. ముఖ్యంగా కొన్ని ఎలక్ట్రిక్ కార్లపై రూ.3.5 లక్షలకు పైగా ప్రయోజనాలు లభిస్తున్నాయి. అయితే ఈ ఆఫర్లు మోడల్, వేరియంట్, తయారీ సంవత్సరం, డీలర్‌షిప్, నగరం, అందుబాటులో ఉన్న స్టాక్, అర్హత వంటి అంశాలపై ఆధారపడి మారవచ్చు. టియాగో, టిగోర్‌పై ఇలా. కొత్తగా విడుదలైన టియాగో ఫేస్‌లిఫ్ట్‌పై ఆగస్టులో అధికారిక డిస్కౌంట్ లేదు. అయితే ప్రీ-ఫేస్‌లిఫ్ట్ టియాగో, టిగోర్ (ఊజు వేరియంట్ మినహా)పై ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. రూ.15,000 వరకు క్యాష్ డిస్కౌంట్ లభిస్తోంది. రూ.10,000 ఎక్స్ఛేంజ్ బోనస్ లేదా రూ.15,000 స్క్రాపేజ్ బెనిఫిట్ ఉంది. ఎంపిక చేసిన టియాగో యూనిట్లపై రూ.5,000 ఫ్రీడమ్ సెలబ్రేషన్ బోనస్ కూడా అందిస్తున్నారు. ప్రీ-ఫేస్‌లిఫ్ట్ టియాగో ఈవీపై మాత్రం రూ.1.45 లక్షల వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఆల్ట్రోజ్‌పై రూ.70 వేల ప్రయోజనాలు టాటా ఆల్ట్రోజ్‌పై రూ.35,000 వరకు క్యాష్ బెనిఫిట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా రూ.15,000 ఎక్స్ఛేంజ్ సపోర్ట్, రూ.20,000 వరకు స్క్రాపేజ్ బెనిఫిట్ పొందే అవకాశం ఉంది. అర్హతను బట్టి మొత్తం ప్రయోజనం మరింత పెరగవచ్చు. పంచ్.. పంచ్ ఈవీపై భారీ తేడాస్టాండర్డ్ టాటా పంచ్‌పై ఆగస్టులో అధికారిక ఆఫర్లు లేవు. అయితే ప్రీ-ఫేస్‌లిఫ్ట్ పంచ్ ఈవీపై భారీ డిస్కౌంట్లు ఉన్నాయి. స్టాక్ అందుబాటులో ఉంటే రూ.1.45 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చు. నెక్సాన్‌పై రూ.90 వేల వరకు. టాటా నెక్సాన్ ఐసీఈ వెర్షన్‌పై ఈ నెలలో ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయి. రూ.55,000 వరకు క్యాష్ డిస్కౌంట్‌తో పాటు రూ.15,000 ఎక్స్ఛేంజ్ సపోర్ట్, రూ.20,000 వరకు స్క్రాపేజ్ బెనిఫిట్ లభిస్తుంది. మొత్తంగా రూ.90,000 వరకు ప్రయోజనం పొందే అవకాశం ఉంది. నెక్సాన్ ఈవీపై కూడా రూ.45,000 వరకు ఆఫర్లు ఉన్నాయి.కర్వ్‌పై భారీ ఆఫర్లు టాటా కర్వ్‌పై పలు రకాల ప్రయోజనాలను కంపెనీ అందిస్తోంది. రూ.30,000 క్యాష్ డిస్కౌంట్, రూ.40,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.45,000 స్క్రాపేజ్ బెనిఫిట్, రూ.50,000 వరకు లాయల్టీ బోనస్ పొందొచ్చు. ఇక 2025 మోడల్ ఇయర్ కర్వ్ ఈవీ స్టాక్‌పై రూ.3.5 లక్షలకు పైగా ప్రయోజనాలు లభిస్తున్నాయి. సియెర్రాపై కూడా ఆఫర్లు ఇటీవల మార్కెట్లోకి వచ్చిన టాటా సియెర్రా ఐసీఈపై రూ.30,000 స్క్రాపేజ్ బెనిఫిట్‌తో పాటు ఎంపిక చేసిన వేరియంట్లపై లాయల్టీ ప్రయోజనాలు ఉన్నాయి. అయితే సియెర్రా ఈవీపై ప్రస్తుతం అధికారిక డిస్కౌంట్లు లేవు. హారియర్, సఫారిపై రూ.70 వేల వరకు టాటా హారియర్, సఫారిపై కలిపి రూ.70,000 వరకు ప్రయోజనాలు లభించవచ్చు. రూ.10,000 క్యాష్ డిస్కౌంట్, రూ.25,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.35,000 వరకు స్క్రాపేజ్ బెనిఫిట్ పొందొచ్చు. హారియర్ ఈవీపై రూ.1 లక్ష వరకు ఫ్రీడమ్ సెలబ్రేషన్ ఆఫర్ ఉంది. రూ.50,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.75,000 వరకు స్క్రాపేజ్ బెనిఫిట్, ఇప్పటికే టాటా ఈవీ కలిగి ఉన్నవారికి రూ.1 లక్ష వరకు లాయల్టీ బెనిఫిట్ లభిస్తుంది.

# గ్లోబల్ ఈ-కామర్స్‌లో సంచలనం అమెజాన్‌ను అందుకున్న టెము

**గ్లోబల్ క్రాస్-బార్డర్ ఈ-కామర్స్‌లో అమెజాన్‌ను సమం చేసిన టెము**

**కేవలం రెండేళ్లలో 9% నుంచి 24%కి చేరిన టెము మార్కెట్ వాటా**

**చైనా నుంచి నేరుగా చౌక వస్తువులను అమ్మడమే టెము విజయ రహస్యం**

**టెము, షీన్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై అమెరికా, యూరప్ దేశాల్లో కఠిన నిబంధనలు**

**దిగుమతి సుంకాలు, కొత్త ఛార్జీలతో చౌక వస్తువుల ధరలు పెరిగే అవకాశం**




గ్లోబల్ క్రాస్-బార్డర్ ఈ-కామర్స్ మార్కెట్‌లో చైనాకు చెందిన టెము సంచలనం సృష్టిస్తోంది. కొన్నేళ్లుగా ఈ రంగంలో తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న దిగ్గజ సంస్థ అమెజాన్‌తో సమానంగా మార్కెట్ వాటాను సాధించి, తీవ్రమైన పోటీనిస్తోంది. చైనా నుంచి నేరుగా వినియోగదారులకు అత్యంత చౌక ధరలకు వస్తువులను అందించే వ్యూహంతో టెము అనూహ్యమైన వృద్ధిని నమోదు చేసింది. స్టాటిస్టా విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 2025 నాటికి గ్లోబల్ క్రాస్-బార్డర్ ఈ-కామర్స్‌లో టెము, అమెజాన్ చెరో 24 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో నిలిచాయి. 2023లో కేవలం 9 శాతంగా ఉన్న టెము వాటా, 2024 నాటికి 22 శాతానికి, ఇప్పుడు 24 శాతానికి వేగంగా పెరగడం విశేషం. ఇదే సమయంలో, అలీబాబాకు చెందిన అలీఎక్స్‌ప్రెస్ 8 శాతానికి పడిపోగా, ఒకప్పుడు ప్రముఖంగా ఉన్న విష్ (ఔఅంప్త) ఇప్పుడు కేవలం 1 శాతానికి పరిమితమైంది. చైనా నుంచి నేరుగా వస్తువులను పంపే ఈ విధానానికి ఇప్పుడు యూరప్, అమెరికా దేశాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయి. యూరోపియన్ యూనియన్ (ఞఖ), 2026 జులై 1 నుంచి చైనా నుంచి వచ్చే తక్కువ విలువైన పార్శిళ్లపై ప్రతి వస్తువుకు ఆ3 కస్టమ్స్ ఛార్జీని ప్రవేశపెట్టింది. ఇక నవంబర్ 1 నుంచి మరో ఆ2 హ్యాండ్లింగ్ ఫీజు కూడా విధించనున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. దీంతో డెలివరీ ఖర్చులు కాకుండానే ప్రతి చౌక వస్తువుపై కనీసం ఆ5 (సుమారు రూ. 450) అదనపు భారం పడనుంది. ఞఖలోకి ఏటా వచ్చే దాదాపు 600 కోట్ల తక్కువ విలువైన పార్శిళ్లలో 90 శాతానికి పైగా చైనా నుంచే వస్తుండటంతో ఈ ప్రభావం తీవ్రంగా ఉండనుంది. ఇలాంటి ఆంక్షలనే అమెరికా కూడా అమలు చేస్తోంది. తక్కువ విలువైన వస్తువులకు ఇచ్చే పన్ను మినహాయింపును తొలగించడంతో ఇప్పటికే టెము, షీన్ వంటి ప్లాట్‌ఫామ్‌ల అమ్మకాలపై ప్రభావం పడింది. ఈ పరిణామాలతో కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను మార్చుకుంటున్నాయి. విమాన రవాణాను తగ్గించి, స్థానికంగా యూరప్‌లో గిడ్డంగులను (వేర్‌హౌస్‌లు) ఏర్పాటు చేయడంపై దృష్టి సారిస్తున్నాయి. చౌక ధరలతో మార్కెట్‌ను ఆక్రమించిన ఈ చైనా కంపెనీలు ఇప్పుడు పెరిగిన ఖర్చులు, కఠిన నిబంధనలతో కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. భవిష్యత్తులో ఈ కంపెనీల మార్కెట్ వాటాపై ఈ మార్పులు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# భారత్‌కు డాలర్ల వరద.80 బిలియన్లు దాటనున్న విదేశీ పెట్టుబడులు

**రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఫారెక్స్ స్వాప్ స్కీమ్‌ల ద్వారా భారీగా విదేశీ నిధులు**

**ఇప్పటికే 56 బిలియన్ డాలర్లు సమీకరించినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడి**

**707 బిలియన్ డాలర్లకు చేరిన దేశ విదేశీ మారక నిల్వలు**

**ప్రవాస భారతీయుల ఎఫ్‌సీఎన్ఆర్ (బి) డిపాజిట్ల నుంచి అత్యధిక స్పందన**




భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రవేశపెట్టిన మూడు ప్రత్యేక ఫారెక్స్ స్వాప్ స్కీమ్‌ల ద్వారా దేశంలోకి సుమారు 80 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం వస్తుందని భారత్ అంచనా వేస్తోంది. ఈ పథకాలకు అద్భుతమైన స్పందన లభిస్తోందని, ఇప్పటికే 56 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నిధులు సమీకరించినట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఇది దేశ పటిష్టమైన ఆర్థిక మూలాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌లో ఆర్‌బీఐ ఈ రాయితీ డాలర్-రూపీ స్వాప్ పథకాలను ప్రారంభించింది. విదేశీ మారక నిల్వలను బలోపేతం చేయడమే దీని లక్ష్యం. వీటిలో ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) కోసం ఉద్దేశించిన ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ బ్యాంక్ (ఎఫ్‌సీఎన్ఆర్-బి) డిపాజిట్ల పథకానికి అనూహ్య స్పందన లభించింది. దీని ద్వారానే సుమారు 52.3 బిలియన్ డాలర్లు వచ్చాయి. దీంతో ఈ స్కీమ్‌ను గడువు కంటే నెల ముందే (ఆగస్టు చివరిలో) ముగించారు. మిగిలిన రెండు పథకాలు మాత్రం కొనసాగుతున్నాయి. ఈ నిధుల ప్రవాహం దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవలే ఫారెక్స్ నిల్వలు 707 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది ఈ ఆర్థిక సంవత్సరంలోనే అత్యధికం. ఒక్క వారంలోనే 14 బిలియన్ డాలర్లకు పైగా నిల్వలు పెరగడానికి ఈ స్కీమ్‌లు కూడా ఒక కారణం. ఈ పథకాల ద్వారా వచ్చిన డాలర్లను ఆర్‌బీఐ స్వీకరించి, తన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ)లో జమ చేస్తుంది. తద్వారా నిల్వలు క్రమంగా పెరుగుతాయి. ఈ భారీ ఇన్‌ఫ్లోల వల్ల 2027 ఆర్థిక సంవత్సరానికి గాను దేశ చెల్లింపుల బ్యాలెన్స్ (బీవోపీ) లోటు నుంచి మిగులుకు చేరుతుందని, సుమారు 50 బిలియన్ డాలర్ల సర్‌ప్లస్ నమోదవుతుందని అంచనా. ఇది రూపాయికి మద్దతు ఇవ్వడమే కాకుండా, ప్రపంచ అనిశ్చితుల మధ్య ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తుంది. మొత్తంగా, ఈ పథకాలు భారత్ బాహ్య ఆర్థిక స్థితిని మరింత పటిష్ఠం చేశాయి.

# మీ స్టార్టప్‌కు నిధులు కావాలా ఈ ప్రభుత్వ పథకాలపై ఓ లుక్కేయండి

**స్టార్టప్‌లకు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా మద్దతు**

**అన్ని పథకాలు నేరుగా నగదు ఇవ్వవు.. గ్రాంట్లు, పెట్టుబడులు, రుణ హామీలు వేర్వేరు**

**నిధి-ప్రయాస్ 2.0 కింద ప్రోటోటైప్‌కు రూ.40 లక్షల వరకు సాయం**



భారతదేశంలో స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలకు చేయూతనివ్వడానికి కేంద్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తోంది. ఆలోచన దశ నుంచి ప్రోటోటైప్ తయారీ, వెంచర్ క్యాపిటల్, రుణాల సమీకరణ వరకు వివిధ దశల్లో ఈ పథకాలు అండగా నిలుస్తున్నాయి. అయితే, ప్రతి పథకం అందించే సహాయం, దాని స్వరూపం వేర్వేరుగా ఉంటాయి. అన్ని పథకాలు నేరుగా వ్యవస్థాపకుల చేతికి డబ్బును అందించవన్న విషయాన్ని గమనించాలి. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అనేక గణాంకాలు పాతవి లేదా తప్పు అని అధికారిక సమాచారం స్పష్టం చేస్తోంది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొన్ని ముఖ్యమైన పథకాలలో నిధి-ప్రయాస్, సమృద్ధి, టైడ్ 2.0, స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్, క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ఫర్ స్టార్టప్స్ క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఈ పథకాలపై పూర్తి అవగాహనతో ముందడుగు వేయడం వ్యవస్థాపకులకు ఎంతో అవసరం.ప్రోటోటైప్, ప్రారంభ దశ కోసం పథకాలు నిధి-ప్రయాస్ 2.0: సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కింద పనిచేసే ఈ పథకం, వినూత్న ఆలోచనలను ప్రోటోటైప్‌లుగా మార్చడానికి సహాయపడుతుంది. నిధి-ప్రయాస్ 2.0 కింద, టెక్నాలజీ ఆధారిత ఆవిష్కరణలకు ఒక్కో స్టార్టప్‌కు గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు ప్రోటోటైప్ ఫండింగ్ లభిస్తుంది. డీప్‌టెక్ వంటి అధునాతన ప్రోటోటైప్‌ల కోసం 'అడ్వాన్స్ ప్రయాస్ సెంటర్లు' రూ. 40 లక్షల వరకు సాయం అందిస్తాయి. గతంలో ఈ పథకం కింద గరిష్ఠ పరిమితి రూ. 10 లక్షలు మాత్రమే. ఇది మహిళల స్టార్టప్‌లకు రూ. 10 కోట్ల ఈక్విటీ ఫండింగ్ ఇచ్చే పథకం అని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం.సమృద్ధి ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఈ పథకం, ఐటీ ఆధారిత స్టార్టప్‌లు వేగంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఎంపికైన స్టార్టప్‌లకు యాక్సిలరేటర్ల ద్వారా రూ. 40 లక్షల వరకు మ్యాచింగ్ ఫండింగ్ సపోర్ట్ అందిస్తుంది. కస్టమర్లు, ఇన్వెస్టర్లతో కనెక్ట్ అవ్వడానికి కూడా ఈ పథకం సహాయపడుతుంది.టైడ్ 2.0 ఇది కూడా మీవత్ పరిధిలోనిదే. టెక్నాలజీ స్టార్టప్‌లకు ప్రారంభ దశలో నిధులు, ఇంక్యుబేషన్, మెంటరింగ్ అందిస్తుంది. ఆలోచనను ప్రాథమికంగా నిరూపించడానికి (ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్) రూ. 4 లక్షల వరకు, ప్రోటోటైప్ అభివృద్ధికి రూ. 7 లక్షల వరకు గ్రాంట్, ఉత్పత్తి అభివృద్ధి, మార్కెటింగ్ కోసం రూ. 40 లక్షల వరకు పెట్టుబడి రూపంలో సహాయం లభిస్తుంది.పెట్టుబడులు, వెంచర్ క్యాపిటల్ కోసం స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్: ప్రభుత్వం నేరుగా స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టకుండా, సెబీ గుర్తింపు పొందిన వెంచర్ ఫండ్స్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. రూ. 10,000 కోట్ల కార్పస్‌తో ప్రారంభమైన ఈ పథకం కింద, 2025 మార్చి 31 నాటికి 153 ఏఐఎఫ్‌లకు రూ. 11,808 కోట్లు కేటాయించినట్లు సిడ్బీ నివేదించింది.ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0: 2026 ఏప్రిల్‌లో రూ. 10,000 కోట్ల కార్పస్‌తో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇది కూడా ఏఐఎఫ్‌ల ద్వారానే స్టార్టప్‌లలో పెట్టుబడులు పెడుతుంది. ముఖ్యంగా డీప్‌టెక్, వినూత్న తయారీ రంగం, ప్రారంభ దశలోని స్టార్టప్‌లపై ఇది దృష్టి పెడుతుంది. స్టార్టప్‌లు నేరుగా ప్రభుత్వానికి కాకుండా, ఈ పథకం కింద ఎంపికైన ఏఐఎఫ్‌లను పెట్టుబడుల కోసం సంప్రదించాలి. రుణాల కోసం ప్రభుత్వ హామీ పథకాలు క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ఫర్ స్టార్టప్స్ ఇది స్టార్టప్‌లకు నేరుగా రుణాలు ఇవ్వదు. డీపీఐఐటీ గుర్తింపు పొందిన స్టార్టప్‌లు బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నప్పుడు, ఆ రుణానికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం హామీ ఇస్తుంది. దీనివల్ల బ్యాంకులు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తాయి. సవరించిన నిబంధనల ప్రకారం, ఒక్కో స్టార్టప్‌కు రూ.20 కోట్ల వరకు తీసుకునే రుణాలకు ఈ హామీ వర్తిస్తుంది. రూ.10 కోట్ల వరకు రుణంలో 85 శాతం, ఆపైన రుణంలో 75 శాతం డిఫాల్ట్ మొత్తానికి ప్రభుత్వం హామీ ఇస్తుంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఈ పథకం కూడా రుణ హామీని మాత్రమే అందిస్తుంది. సభ్యులుగా ఉన్న బ్యాంకులకు, వారు ఇచ్చే రుణాలకు ఇది హామీ ఇస్తుంది. ప్రస్తుతం ఒక్కో సంస్థకు రూ.10 కోట్ల వరకు తీసుకునే రుణాలకు ఈ గ్యారెంటీ వర్తిస్తుంది. 2025లో ఈ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ. 10 కోట్లకు పెంచారు. మొత్తం మీద, ప్రభుత్వ మద్దతు అనేది గ్రాంట్, పెట్టుబడి, మ్యాచింగ్ ఫండింగ్, రుణ హామీ వంటి పలు రూపాల్లో ఉంటుందని వ్యవస్థాపకులు గ్రహించాలి. ఒక పథకం కింద ప్రకటించిన గరిష్ఠ మొత్తం ప్రతి ఒక్కరికీ లభించే నగదు కాదని, అర్హత నిబంధనలు, ఎంపిక ప్రక్రియ, వ్యాపార దశ, సంబంధిత ఇంక్యుబేటర్ లేదా బ్యాంకు వంటి అనేక అంశాలపై అందే సహాయం ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

# సెప్టెంబర్‌లో ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ సందడి భారీ మార్పులతో కొత్త మోడల్

**వేరియబుల్ అపెర్చర్ టెక్నాలజీతో రానున్న మెయిన్ కెమెరా**

**శక్తిమంతమైన ఎ20 ప్రో చిప్‌సెట్, 12జీబీ ర్యామ్‌తో రాక**

**ధర సుమారు 100 నుంచి 300 డాలర్ల వరకు పెరిగే సూచనలు**

**ఈసారి ప్రో మోడల్స్ మాత్రమే విడుదల, స్టాండర్డ్ మోడల్స్ వాయిదా**



టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాపిల్ ఐఫోన్ 18 సిరీస్‌కు సంబంధించిన కీలక వివరాలు ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లతో పాటు యాపిల్ నుంచి తొలి ఫోల్డబుల్ ఫోన్ కూడా విడుదలయ్యే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈసారి ఐఫోన్ కెమెరా టెక్నాలజీలో భారీ మార్పులు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. లీకుల ప్రకారం.. ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్‌లో ప్రధాన ఆకర్షణగా వేరియబుల్ అపెర్చర్ కెమెరా ఉండనుంది. డీఎస్ఎల్ఆర్ కెమెరాల మాదిరిగా, కాంతిని బట్టి అపెర్చర్‌ను మార్చుకునే ఈ ఫీచర్‌తో తక్కువ వెలుతురులోనూ అద్భుతమైన ఫోటోలు తీయవచ్చు. వెనుక వైపు 48 మెగాపిక్సెల్ సామర్థ్యంతో మూడు కెమెరాలు (మెయిన్, అల్ట్రావైడ్, టెలిఫోటో) ఉంటాయని, ముందు వైపు 18ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంటుందని సమాచారం. పనితీరు విషయంలో కూడా ఈ ఫోన్ కొత్త బెంచ్‌మార్క్‌లు సెట్ చేయనుంది. యాపిల్ సొంతంగా తయారు చేసిన, టీఎస్ఎంసీ 2-నానోమీటర్ టెక్నాలజీపై పనిచేసే శక్తిమంతమైన ఎ20 ప్రో చిప్‌ను ఇందులో ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు 12జీబీ ర్యామ్, 5,100 ఎంఏహెచ్ కంటే ఎక్కువ సామర్థ్యం గల పెద్ద బ్యాటరీ ఉండటంతో వేగం, బ్యాటరీ లైఫ్ రెండూ మెరుగ్గా ఉంటాయని భావిస్తున్నారు. 6.9-అంగుళాల ప్రకాశవంతమైన డిస్‌ప్లే, చిన్న డైనమిక్ ఐలాండ్, 'డార్క్ చెర్రీ' వంటి కొత్త రంగు ఆప్షన్ కూడా ఉండొచ్చని లీక్స్ చెబుతున్నాయి.అయితే, ఈసారి యాపిల్ తన వ్యూహంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్‌లో కేవలం ప్రో, ప్రో మ్యాక్స్, ఫోల్డబుల్ మోడల్స్‌ను మాత్రమే విడుదల చేసి, స్టాండర్డ్ ఐఫోన్ 18, ఇతర మోడల్స్‌ను 2027 మార్చికి వాయిదా వేయనుందని సమాచారం. పెరిగిన విడిభాగాల ధరల కారణంగా, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ప్రారంభ ధర గత మోడల్ కంటే 100 నుంచి 300 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## వరుస నష్టాలకు బ్రేక్ భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

**628.04 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ , 153.55 పాయింట్లు పెరిగిన నిఫ్టీ**

**రియల్టీ, ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు**

**వరుస నష్టాల నేపథ్యంలో కనిష్టాల వద్ద కొనుగోళ్లు**



వరుస నష్టాలతో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లకు ఎట్టకేలకు ఊరట లభించింది. రియల్టీ, ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి.సెన్సెక్స్ 628.04 పాయింట్లు లాభపడి 77,537.72 వద్ద ముగిసింది. నిఫ్టీ 153.55 పాయింట్లు పెరిగి 24,231.85వద్ద స్థిరపడింది. నిఫ్టీలో ఎటర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే రియల్టీ సూచీ దాదాపు 2 శాతం పెరిగింది. ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లలోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇటీవలి మార్కెట్ పతనంతో తక్కువ స్థాయికి చేరిన షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడంతో మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడిందని నిపుణులు తెలిపారు.రానున్న సెషన్‌లో నిఫ్టీకి 24,100-24,000 స్థాయి కీలక మద్దతుగా ఉంటుందని నిపుణులు అంచనా వేశారు. 24,300, 24,575 వద్ద నిరోధాలు ఎదురుకావచ్చని పేర్కొన్నారు. 24,000 స్థాయిని నిలబెట్టుకుంటే కోలుకునే అవకాశాలు కొనసాగుతాయని, దాని కిందకు పడిపోతే మళ్లీ అమ్మకాల ఒత్తిడి పెరగొచ్చని సూచించారు.

# హోమ్ లోన్ తీసుకున్నారా కొత్త ప్రతిపాదనలు తెలుసా



హోమ్‌లోన్ల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గృహ రుణాలపై ఫ్లోటింగ్ వడ్డీ రేట్లను రీసెట్ చేసే విధానంలో మార్పులు తేబోతోంది. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ ఫ్రేమ్‌వర్క్‌ను విడుదల చేసింది. మరి, ఇంతకీ ఈ కొత్త నిబంధనలు ఏం చెబుతున్నాయి? వీటివల్ల రుణ గ్రహీతలపై ఎలాంటి ప్రభావం పడబోతోంది? అనేది ఈ స్టోరీలో చూద్దాం. హోమ్‌లోన్‌లు సాధారణంగా ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో ముడిపడి ఉంటాయి. అంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను తగ్గించినా, పెంచినా.. ఆ నిర్ణయానికి అనుగుణంగా బ్యాంకులు కూడా తమ వడ్డీ రేట్లను సవరించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం అన్ని బ్యాంకులూ ఈ మార్పుటును వెంటనే సవరించడం లేదు. కొన్ని బ్యాంకులు నెలలు, ఏడాది వరకు కూడా సమయం తీసుకుంటున్నాయి. దీనివల్ల ఆ తగ్గింపు ప్రయోజనం రుణ గ్రహీతలకు అందడం లేదు.ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టేలా కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. ఫ్లోటింగ్ రేట్ రుణాల వడ్డీ రేటును రీసెట్ చేసే వ్యవధి 3 నెలలకు మించకూడదు అని పేర్కొంది. అంటే వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా 3 నెలల్లోపు తమ రుణాల వడ్డీ రేట్లను సవరించాల్సి ఉంటుంది. దీనివల్ల తగ్గిన వడ్డీ ప్రయోజనం రుణ గ్రహీతలకు త్వరగా అందే అవకాశం ఉంటుంది. ఇదే నిబంధన వడ్డీ రేట్లు పెరిగినప్పుడు కూడా వర్తిస్తుంది. అంటే, వడ్డీ రేట్లు పెరిగితే ఆ ప్రభావం కూడా రుణ గ్రహీతలపై త్వరగా పడే అవకాశం ఉంటుంది. ఈ ప్రతిపాదనలపై సెప్టెంబర్ 11 వరకు బ్యాంకులు, సంబంధిత వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించనుంది. అనంతరం తుది నిబంధనలు ఫైనల్ చేసి, వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలు చేసే అవకాశం ఉందని సమాచారం.పర్సనల్, ఆటో ఫైనాన్స్?కు వర్తిస్తుందా ఈ మార్పు ప్రతిపాదన కేవలం హౌసింగ్? రుణాలకు మాత్రమే వర్తిస్తుందా? లేదంటే పర్సనల్, ఆటో ఫైనాన్స్?కు కూడా వర్తిస్తుందా? అనే సందేహం వస్తుంది. దీనికి నిపుణులు క్లారిటీ ఇస్తున్నారు. ఆర్బీఐ చేసే ఈ కొత్త ప్రతిపాదన ఫ్లోటింగ్ రేట్ రుణాలకు మాత్రమే వర్తిస్తుందని చెబుతున్నారు. కాబట్టి స్థిరమైన వడ్డీ రేటుతో నడిచే వ్యక్తిగత, ఆటో ఫైనాన్స్ వంటి ఇతర రుణాలపై ఈ ప్రభావం ఉండదని తెలుస్తోంది. రాబోయే రోజుల్లో హౌసింగ్ లోన్ తీసుకోబోయే వారితోపాటు, ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి కూడా ఈ నిబంధనలు వర్తించనున్నాయి.మొత్తంగా చూస్తే, ప్రతిపాదన అమల్లోకి వస్తే, వడ్డీ రేట్లు పెంచినా, తగ్గినా సాధ్యమైనంత త్వరగా బ్యాంకులు ఆ నిర్ణయాన్ని అమలు చేయాలన్నదే ఈ ప్రతిపాదనలు ఉద్దేశ్యం. మరి, తుది నిర్ణయాల్లో ఏమైనా మార్పు చేస్తారా? లేదంటే ఇదే డ్రాఫ్ట్?ను ఫైనల్ చేస్తారా? అనేది చూడాల్సి ఉంది.

## డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరు: రాజ్‌పాల్ యాదవ్



ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు రాజ్‌పాల్ యాదవ్ గత కొంతకాలంగా చెక్ బౌన్స్ కేసుల వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలు, ఆర్థిక ఇబ్బందులు మరియు న్యాయపరమైన వివాదాలపై ఆయన స్పందించారు. సినిమా పట్ల తనకు ఉన్న అనుబంధాన్ని, అంకితభావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బుతో కొలవలేమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరంటూ తేల్చిచెప్పారు. 2013 నుంచి 2016 మధ్య కాలంలో తలెత్తిన సంక్షోభం వల్ల తాను కోట్లల్లో నష్టాన్ని చవిచూశానని ఆయన తెలిపారు. ఈ చట్టపరమైన చిక్కుల కారణంగా తన వృత్తిపరమైన ప్రయాణానికి తీవ్ర విఘాతం కలిగిందని, విదేశాల్లో జరగాల్సిన కనీసం 50కి పైగా పర్యటనలు, టూర్లను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అనివార్య పరిస్థితుల వల్ల తన పారితోషికాన్ని కూడా తగ్గించుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. డబ్బు కంటే కళే తనకు ముఖ్యమని చెబుతూ.. తాను కేవలం సినిమా విద్యార్థినని, నటనలో పరిపూర్ణత సాధించడమే తన లక్ష్యమని రాజ్‌పాల్ యాదవ్ అన్నారు. ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మారలేదన్నారు. విమానాశ్రయాల్లో ప్రతిసారీ వందలాది మంది అభిమానులు వచ్చి తనతో సెల్ఫీలు దిగడమే ప్రజల నుంచి తనకు లభిస్తున్న నిజమైన ఆదరణకు నిదర్శనమని ఆయన తెలిపారు. గతంలో నటుడు రాజ్‌పాల్ యాదవ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అటా పటా లపట్టా' (ఘ్ఖ ఝ్ఖు ఝుజూఖ్) సినిమా ఆయన కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ చిత్రం కోసం ఆయన పెద్దఎత్తున అప్పులు చేసి భారీ వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆయన తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలోనే తలెత్తిన లావాదేవీల వివాదాలు కోర్టుల వరకు వెళ్లాయి. ఈ విఫల ప్రయత్నం కారణంగా తలెత్తిన ఆర్థిక సమస్యలు చెక్ బౌన్స్ కేసులకు దారితీశాయి. దీనికి సంబంధించి పలు వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు రాజ్‌పాల్ యాదవ్‌ను దోషిగా తేల్చింది. ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదుదారునికి భారీ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## ధర్మస్థల నియోజకవర్గం



సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్‌సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞానప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తున్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. నటీనటులంతా ఈ సినిమాలో భాగమైనందుకు ఆనందం వెలిబుచ్చారు. అన్ని వర్గాలకూ నచ్చే ఓ మంచి కథతో థియేటర్లలోకి రాబోతున్నామని దర్శకుడు జై జ్ఞానప్రభ తోట నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత మేరుం భాస్కర్, పీవీఆర్ సినిమాస్ ప్రతినిధి ఉదయ్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి మాటలు: అస్లాం, కెమెరా: వెంకట హనుమ, సంగీతం: మహావీర్ ఎల్లంధర్.




## హైప్ పెంచేస్తున్న సుహాస్, సూరి 'మండాడి' పోస్టర్లు

టాలీవుడ్ యాక్టర్ సుహాస్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న తమిళ చిత్రం మండాడి (మీఅఝుఎఱ). సుహాస్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ఈ మూవీలో తమిళ నటుడు సూరి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన రషెస్ నెట్టింట హల్ చల్ చేస్తుండగా సుహాస్ బర్త్ డే స్పెషల్ ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. మరోవైపు సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసినట్టు తెలియజేస్తూ సూరి బోటు రైడ్ చేస్తూ అగ్రెసివ్‌గా ఉన్న లుక్‌ను షేర్ చేశారు. ఈ లుక్ మండాడిపై హైప్ పెంచేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మండాడి థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ దక్కించుకుంది. దీంతో మండాడి సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోతున్నాయి. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీలో సుహాస్ సాట్టపులి రోల్‌లో కనిపించబోతున్నాడు. మహిమా నంబియార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ తెరకెక్కిస్తోంది.




## శర్వానంద్ 'భోగి' సినిమా విడుదల వాయిదా.. అసలు కారణం ఇదే!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వాస్తవానికి ఆగస్టు 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్ఎక్స్ (ఎఖీశ) పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో ఈ బలమైన కథ సాగనుండగా, ఇందులో శర్వానంద్ 'గంగా' అనే అత్యంత ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆయన సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా క్లైమాక్స్ కోసం చిత్రబృందం ఏకంగా 30 రోజుల పాటు సాగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను ఇటీవల విజయవంతంగా పూర్తి చేసింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314